# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 26 నవంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 12


# కేటీఆర్‌కు ఘన స్వాగతం

**చౌటుప్పల్ నవంబర్ 25(నినాదం న్యూస్)**



మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకు చౌటుప్పల్ లో బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ఘనంగా స్వాగతం పలికాయి. హైదరాబాద్ నుంచి మహబూబాబాద్ వెళ్తున్న కేటీఆర్ ను చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం జాతీయ రహదారిపై మాజీ ఎమ్మెల్యే కూసుకుంట ప్రభాకర్ రెడ్డి, పాల్వాయి స్రవంతిల ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్చాన్ని అందజేశారు. పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. స్వాగతం పలికిన వారిలో మాజీ జడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కాటి నిరంజన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అల్మాసిపేట కిష్టయ్య, బీఆర్టియు జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, కొత్త పర్వతాలు యాదవ్,ముప్పిడి శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చిన్నం బాలరాజు కురుమ ,గ్రంథాలయ మాజీ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, గుండెబోయిన వెంకటేష్ యాదవ్ గుడిమల్కాపురం మాజీ యంపీటీసీ శివరాత్రి విద్యాసాగర్ కవిత, కౌన్సిలర్ తాడూరు పరమేష్,మాజీ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్,చౌట వేణుగోపాల్ గౌడ్, పర్నె శ్రీధర్ రెడ్డి, నలపరాజు రమేష్,మెట్టు మహేశ్వర్ రెడ్డి, నర్రి నర్సింహా,భూపాల్ రెడ్డి కర్నాటి వెంకటేష్,బీఆర్ఎస్ యూత్ మున్సిపల్ అధ్యక్షుడు తొర్పునూరి నర్సింహ్మా గౌడ్, బాతరాజు యాదయ్య, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత..



**- ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ పై కేసు నమోదు**

**- కాటారం ఎస్సై మ్యాక అభినవ్**

**కాటారం, నవంబర్ 25, నినాదం న్యూస్**

కాటారం మండల కేంద్రానికి రాత్రి సమయంలో మానేరు నుండి ఇసుక రవాణా చేస్తున్నారనే సమాచారంతో పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తూ గంగారం మూలమలుపు వద్దకు చేరుకునే సరికి ఇసుక లోడ్తో వస్తు పోలీస్ పార్టీకి ఎదురుగా రాగా దానిని నిలువరించి ట్రాక్టర్ డ్రైవర్ను విచారించినట్లు తెలిపారు. డ్రైవర్ పేరు తైనేని శ్రీధర్ అని కాటారం మండలం మద్దులపల్లికి చెందినట్లు తెలిపాడని అన్నారు. ట్రాక్టర్ ఓనర్ బోడ శ్రీనుతో మానేరు నది నుంచి రాత్రి సమయంలో ట్రాక్టర్ ద్వారా తీసుకు రాగా, వెంటనే ట్రాక్టర్ ఇసుకతో పాటుగా సీజ్ చేసి డ్రైవర్, ఓనర్ పై కేసు నమోదు చేసినట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు.

### పొలం గట్టున రైతులతో కూర్చొని

# పంట వివరాలు ఆరా

**వరి కోత మిషన్ పై కూర్చొని పంట కోతలను ప్రత్యక్షంగా చూసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, నవంబర్25( నినాదం న్యూస్)**



వరి పంట కోతను పరిశీలించి, పొలం గట్టున రైతులతో కూర్చొని పంట దిగుబడి, వ్యవసాయ వివరాలను, సమస్యల గురించి రైతులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడి ఆరా తీశారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తల్లాడ మండల కేంద్రంలో పర్యటించి మంగాపురం రోడ్డులో ఉన్న తమ్మిశెట్టి లక్ష్మీనర్సయ్య రైతు పొలంలో జరుగుతున్న వరి పంట కోతలను పరిశీలించి, అక్కడున్న రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని వరి కోతల మిషన్ పై కూర్చొని వరి కోతలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ధాన్యం పంట విస్తీర్ణం, వస్తున్న దిగుబడి, కొనుగోలు ప్రక్రియ ఎలా జరుగుతుంది, ధాన్యం డబ్బులు సకాలంలో వస్తున్నాయా, రైస్ మిల్లర్ల దగ్గర ఏదైనా కోతలు జరుగు తున్నాయా, అధికారుల స్పందన వంటి వివరాలను తెలుసు కున్నారు. వరి కోతల యంత్రం తమిళనాడు నుంచి వచ్చిందని తెలుసుకున్న కలెక్టర్ గంట సమయానికి ఎంత విస్తీర్ణంలో పంట కోత జరుగుతుంది, ఎంత డబ్బులు అవుతాయి వంటి వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ రైతు పొలంలో గట్టు పై రైతులతో కూర్చొని మాట్లాడారు. సాగు నీటి వసతి ఎలా ఉంది, విద్యుత్ సమస్యలు -మిగతా 2లో




# యూనియన్ బ్యాంక్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్

**-ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, నవంబర్25 (నినాదం న్యూస్)**

సామాజిక బాధ్యతతో ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు అంబులెన్స్ అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, యూనియన్ బ్యాంక్ వారు చాలా మంచి కార్యక్రమం చేపట్టారని కలెక్టర్ అభినందించారు. బ్యాంకుల పట్ల ప్రజలకు ఉన్న వివిధ రకాల భయాలను తొలగించే దిశగా ప్రజల సంక్షేమం కోసం తాము ఉన్నామని చెబుతూ పబ్లిక్ బ్యాంకులు సామాజిక బాధ్యతతో నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. బ్యాంకర్ల సహకారంతోనే ప్రభుత్వం రూపొందించే వివిధ పాలసీలు, కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అద్భుతంగా పని చేస్తుందని, వివిధ రకాల వైద్య సేవలు రోగులకు మరింత మెరుగ్గా అందించేందుకు నర్సులు, వైద్యులు బాగా శ్రమ పడుతున్నారని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి అధికంగా రోగులు వచ్చినప్పటికీ వెనకకు పంపకుండా మంచి సేవలు అందిస్తున్న సిబ్బందికి ప్రత్యేకంగా కలెక్టర్ అభినందించారు. జిల్లా లోని మారుమూల ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలకు మెరుగైన సేవలు అందించేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సి బిలిటీలో భాగంగా ప్రభుత్వ వైద్య ఆసుపత్రికి ఒక అంబులెన్స్ ను విరాళంగా అందించడం ద్వారా సామాజిక బాధ్యతను నిరూపించారని కలెక్టర్ అన్నారు. ప్రజల అత్యవసర -మిగతా 2లో



# హలో మాల..ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ



**మహాముత్తారం, నవంబర్ 25 (నినాదం న్యూస్):**

డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తలపెట్టిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి హలో మాల చలో హైదరాబాద్ మాలల సింహ గర్జన వాల్ పోస్టర్‌లను జిల్లా కన్వీనర్ ముద్దమల్ల బార్గవ్ ఆవిష్కరించారు. సోమవారం మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించిన అనంతరం మండల కమిటీని ఎన్నిక చేశారు. మండల్ కన్వీనర్ గా లింగమల శంకర్, కో కన్వీనర్ గారేపెల్లి లక్ష్మణ్, జంగిడి శ్రీనివాస్, భూతం మధుకర్ లను ఎన్నుకున్నారు.

సికింద్రాబాద్‌లో నిర్వహించే మాలల సింహగర్జనలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో బుర్రి సమ్మయ్య గోల్కొండ రాజన్న, జంగిరి మల్లయ్య, మండల లక్ష్మణ్, రాధారపు వెంకటేష్, బోడ సాగర్, బోడ మధుకర్, ఏనుగు రమేష్, పుట్టల కాపురపు రాజు, బన్నీ, బోడ రాజబాబుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### పొలం గట్టున రైతులతో కూర్చొని

# పంట వివరాలు ఆరా



(మొదటిపేజీ తరువాయి..)

ఏమైనా ఉన్నాయా, గ్రామాలలో త్రాగు నీటి సరఫరా సరిగా జరుగుతుందా వంటి అంశాలను ఆరా తీశారు. ధరణి కి సంబంధించి సమస్యలు ఉన్నాయా అని అడిగి, కలెక్టరేట్ లో ధరణి సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, దరఖాస్తుల సమర్పణ విషయంలో వారి సహకారం తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం అవసరమైన వసతులు కల్పిస్తుందని, ప్రైవేట్ కు దీటుగా విద్యా బోధన చేస్తున్నామని, ప్రభుత్వ వ్యవస్థలపై విశ్వాసం ఉంచి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజోద్దీన్, వ్యవసాయ విస్తరణ అధికారులు బి. మురళీకృష్ణ, బి. సాయి కుమార్, జి. శివకుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విషసర్పం కాటుతో బాలుడు మృతి

**కాటారం, నవంబర్ 25 నినాదం న్యూస్**



ఒంగోలుకు చెందిన ఉప్పలపాటి సత్యనారాయణ కుమారుడు అగు వేదాల్ష్ కార్తికేయ(4) అనే బాలుడు తన అమ్మమ్మ అయిన కల్లగుంట్ల లక్ష్మీ ఇంటి వద్ద గారెపల్లిలో గురువారం సాయంత్రం సుమారు 5:30గంటల ప్రాంతంలో ఇంటిముందు బాలుడు కార్తికేయ ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు ఏదో గుర్తు తెలియని విషసర్పం (పాము) కాటు వేసింది. దీంతో బాలుడు అస్వస్థకు గురి కాగా వెంటనే చికిత్స కోసం వరంగల్ కు తరలించారు. చికిత్స పొందుతూ కార్తికేయ సోమవారం తెల్లవారు జామున 2గంటల ప్రాంతంలో ఎంజిఎం ఆసుపత్రిలో మృతి చెందినట్లు తెలిపారు. ఈమేరకు బాలుడు తండ్రి ఉప్పలపాటి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు.

## యూనియన్ బ్యాంక్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్

(మొదటిపేజీ తరువాయి..)

వైద్య సేవల కొరకు అంబులెన్సు కోరగా, యూనియన్ బ్యాంక్ వారు త్వరితగతిన స్పందించి అంబులెన్సును అందుబాటులోకి తేవడం చాలా సంతోషకరం అని తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ వారు చెప్పట్టిన వివిధ సమాజ సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ ప్రజాసేవలో బ్యాంక్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని ప్రత్యేకంగా అభినందించారు. యూనియన్ బ్యాంక్ ఖమ్మం రీజినల్ హెడ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ హన్మంత రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలను అందించడంలో అంబులెన్సు కీలక పాత్ర పోషిస్తుంది అని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అంబులెన్సుని స్వయంగా నడిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ రావు, ప్రభుత్వ హాస్పిటల్ సూపెరింటెండెంట్ కిరణ్ కుమార్, బ్యాంక్ ఏజీఎమ్ సర్వేశ్, ఏజీఎమ్ సుధాకర్ రావు, డాక్టర్లు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# లగచర్లలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన

**- బక్కి వెంకటయ్య**

**వికారాబాద్ ప్రతినిధి అక్టోబర్ 25 నినాదం న్యూస్:**



సోమవారం కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లెల శంకర్, నీలాదేవి లతో కలిసి లగచర్ల, రోటిబండ తండాలో జరిగిన సంఘటనపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ప్రజల నుండి తగు సమాచారాన్ని సేకరించారు. ఈసందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ జరిగిన సంఘటన దూరదృష్టకరమని, తమ సమస్యలు ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని, అధికారుల పై తిరగబడడం సరిఅయిన విధానం కాదని అన్నారు. సంఘటన జరిగిన పరిణామాల అనంతరం జరుగుతున్న విషయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. సంఘటనలో లేని వారిని కూడా పోలీసులు అరెస్టు చేస్తున్నారని ప్రజలు కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకురాగా, ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పి దృష్టికి తీసుకు వెళ్తానని ఎవరు అధైర్య పడకూడదని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ తమ హక్కుల కోసం పనిచేస్తుందని, మీ బాధలు, సమస్యలను కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారమే ప్రభుత్వం భూ సేకరణ చేపడుతుందని, బలవంతంగా భూసేకరణకు పూనుకోదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా లగచర్ల, రోటిబడ్డ తాండ, పోలేపల్లి, హకీంపేట్ లలో భూ సేకరణ వివరాలను రెవెన్యూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చైర్మన్ తో పాటు ఎస్సి వెల్ఫేర్ అధికారి మల్లేశం, సంబంధిత అధికారులు ఉన్నారు. అనంతరం వికారాబాద్ జిల్లా అనంతగిరి హరిత రిసార్ట్ కు చేరుకున్న ఎస్సి,ఎస్టి కమిషన్ చైర్మన్ కు జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. తదనంతరం మీడియాతో మాట్లాడారు.

## కోత విధించకుండా దిగుమతి చేసుకోవాలే...

**- జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జీ**

**ములుగు ప్రతినిధి,(నినాదం):**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం ఎఫ్ ఏ క్యూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పరిశీలించి కోత లేకుండా దిగుమతి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ సూచించారు. సోమవారం ఖరీఫ్ 2024-25 సీజన్‌లో ధాన్యం కొనుగోలుపై కలెక్టరేట్ సమావేశం మందిరంలో పౌరసరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న ధాన్యం కొనుగోలు, దిగుమతుల సమస్యలపై పౌరసరఫరాల శాఖ సంయుక్త కమిషనర్, సహాయ కమిషనర్ ల సమక్షంలో ఆయన మిలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, అధికారులు మిలర్లకు పలు సలహాలు సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వచ్చిన ధాన్యం ఎఫ్ ఏ క్యూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నదో లేదో పరిశీలించిన తర్వాత ఎటువంటి కోత విధించకుండా దిగుమతి చేసుకోవాలని, ఈ విషయంలో ఏ మిల్లరైనా అవకతవకలకు పాల్పడినచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిదంగా మిలర్లపై చర్య తీసుకోవటంతో పాటు, మిల్లును భవిష్యత్తులో ఎటువంటి బిజినెస్ చేయకుండా రద్దు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సంయుక్త కమిషనర్ మోహన్ కుమార్ రాథోడ్ , సహాయ కమిషనర్ వెంకటేశ్వర్ రావు ,పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాంపతి, పౌరసరఫరాల అధికారి ఫైజల్ హుస్సేన్, డిసిఓ సర్దార్సింగ్, మిలర్ల అధ్యక్షులు బాధం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన బీజేపీ పీసరి కృష్ణారెడ్డి



**కుత్బుల్లాపూర్, నవంబర్ 25 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ బౌరంపేట్ గ్రామం మీదుగా వెళ్లిన ఇతర గ్రామాల ప్రజలు నేటితో ప్రధాన రహదారి సమస్య ఇబ్బందులకు స్వస్తి పలికి రోడ్డు పనులు పూర్తి చేసుకున్నామని బిజెపి నేత పిసరి కృష్ణారెడ్డి తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి హెచ్ఎండబ్ల్యూఎస్ (మిషన్ భగీరధ) మంచి నీటి పైప్ లైన్లు త్రోవ్వడం వలన రోడ్లు ఛిద్రం అయినాయని, ఈ రోడ్డు నిర్మాణం హెచ్ఎండబ్ల్యూఎస్ వాళ్లు ఆర్ అండ్ బి వాళ్ళు కానీ వేయాల్సి వున్నదని, వాళ్ళు పట్టించుకోకపోవడం వలన గ్రామస్థుల అభ్యర్థన మేరకు మున్సిపాలిటీ 17 వార్డు జనరల్ ఫండ్ నుండి కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణారెడ్డి ముందస్తు ఆలోచన చేసి బిల్లు పెట్టుకోవడం, రోడ్డు నిర్మాణం పనులు తాత్సారం వలన ప్రజల ఇబ్బందులు చూడలేక బౌరంపేట్ బీజేపీ నాయకులతో కలిసి రోడ్డు మీద వరి నాటు వేసి నిరసన తెలిపారు. వెంటనే స్పందించిన మున్సిపల్ అధికారులు పనులు ప్రారంభించారు. ఈరోజు కమిషనర్, ఏఈల సహకారంతో రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేసుకోవడం వలన గ్రామస్తులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. రోడ్డు దుస్థితి సమయంలో నిర్మాణ సమయంలో సహకరించిన బౌరంపేట్ గ్రామ ప్రజలు అందరికి పీసరి కృష్ణారెడ్డి ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దుగురు సత్యనారాయణ, గడీల సత్యనారాయణ,చింత మల్లేష్,పీసరి శేఖర్ రెడ్డి,శ్రీకాంత్, సంజీవరెడ్డి, నరేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో కిటకిట లాడిన ఆలయాలు




## - మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

**అల్వాల్, నవంబర్ 25( నినాదం న్యూస్)**
మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కానాజీ గూడలో కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా స్వామివారి ఆలయంలో చివరి సోమవారం శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య హర్షిత గురు పరంపరాగత మహా స్పటిక శివలింగానికి భక్తులచే ఏకాదశ రుద్రాభిషేకం పంచామృతములతో పూజలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఈ పూజలో పాల్గొన్న వారికి ఆయురారోగ్య ఐశ్వర్య నవగ్రహాల దోషాల నివారణ విద్యా వివాహ కీర్తి అధికార ప్రాప్తి మనశ్శాంతి కలుగుతుందని ఆయన తెలియపరిచారు. ఆలయ అభివృద్ధి కి భక్తుల సహాయ సహకారాలు ఎంతైనా అవసరం అని దాతలు ముందుకు రావాలని భక్తులను కోరారు. యధావిదంగా చిలకలగూడ చౌరస్తా బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ అన్న ప్రసాదం జరుగుతుందని అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నదానానికి భక్తులు ధన రూపేన గాని వస్తురూపేన గాని సహకరించాలని కోరారు.

**కిటకిట లాడిన ఆలయాలు**
కార్తీకమాస ఆఖరి సోమవారం పలు శివాలయాలు భక్తులతో కిటకిట లాడాయి శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపారాధన అభిషేకాలలో పాల్గొన్నారు.



# యూనియన్ బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : మీలా మహదేవ్



**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 25( నినాదం న్యూస్)**
సూర్యాపేట జిల్లా కేంద్రంలో యూనియన్ బ్యాంకు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధాకర్ గ్రూప్స్ అధినేత మీలా మహదేవ్ అన్నారు. ప్రజలందరికి అందుబాటులోకి ఉండేలా నూతన భవనంలోకి మార్చిన ఎం.జి.రోడ్ యూనియన్ బ్యాంకు బ్రాంచిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బ్యాంకు అధికారులు ప్రభుత్వాలు అందించే సబ్సిడీ రుణాలపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పిస్తూ సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.

యూనియన్ బ్యాంకు ఎంజి రోడ్ బ్రాంచిని సూర్యాపేట, పరిసర అన్ని ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండేలా పట్టన నడిబొడ్డుకు మార్చడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు రీజినల్ హెడ్ ఎ.హనుమంతరెడ్డి, ఎజీఎంలు టి.సర్వేష్, ఎస్.సుధాకర్రావు, బ్రాంచి హెడ్ బి.లక్ష్మీజీలతో పాటు బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.



# జక్కుల వెంకటయ్యకు కంకణాల వెంకట్ రెడ్డి పరామర్శ

**చింతపల్లి, నవంబర్ 25(నినాదం న్యూస్)**
మండలంలోని గడియ గౌరారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకటయ్య మాతృ మూర్తి ఇటీవల మృతి చెందడంతో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్ రెడ్డి సోమవారం వెంకటయ్య ను పరామర్శించారు.
కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జంగమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని జంగమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉజ్జని విద్యా సాగర్ రావు,సిమర్ల కృష్ణ యాదవ్, జక్కుల సత్తయ్య, జక్కుల కృష్ణయ్య, తదితరులున్నారు.

# స్కేటింగ్ ఛాంపియన్షిప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అంబిటస్ ద స్కూల్ విద్యార్థులు




**చౌటుప్పల్,నవంబరు25(నినాదంన్యూస్):**
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అంబిటస్ ద స్కూల్‌కు చెందిన విద్యార్థులు, ఏఎస్ఆర్ ఇంటర్ స్కూల్ హైదరాబాద్ వారు నిర్వహించిన రెండవ స్కేటింగ్ ఛాంపియన్షిప్‌లో విశేష ప్రతిభను కనబరిచారు. అంబిటస్ ద స్కూల్ నుండి 24 మంది పాల్గొనగా వారిలో 12 మంది విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచారు. స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏఎస్ఆర్ ఇంటర్ స్కూల్ ఛాంపియన్షిప్ వారు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం అంబిటస్ విద్యా సంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రారంభించిన పాఠశాలలో విద్యార్థులు స్కేటింగ్ ఛాంపియన్షిప్‌లో తొలిసారిగా తమ విశేష ప్రతిభను కనబరచడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్కేటింగ్ కోచ్ సిహెచ్ సైదులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# విశ్వనాధునికి ప్రత్యేక పూజలు

**సూర్యాపేట ప్రతినిధి**

**నవంబర్ 25 ( నినాదం న్యూస్)**
సూర్యాపేట పట్టణంలోని శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ ఆలయంలో కార్తీకమాసం నాలుగవ సోమవారాన్ని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు వలివేటి వీరభద్ర శర్మ మాట్లాడుతూ తెల్లవారుజాము నుండే శివుడికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి నక్షత్ర హారతిని ఇచ్చామని తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో శివ మాలలు చేపట్టారని అన్నారు. అదేవిధంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ అర్చకులు సాగర్ శర్మ, సిబ్బంది సతీష్ ఇతరులు పాల్గొన్నారు.

**ఎరకేశ్వర స్వామి కి లక్ష పుష్పార్చన**
సూర్యాపేట పట్టణం పిల్లలమర్రి లో కొలువై ఉన్న ఎరకేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాస నాలుగవ సోమవారాన్ని పురస్కరించుకొని ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా వాసుదేవ్, వీరవేణి దంపతులు కోటి వత్తులు వెలిగించి లక్ష పుష్పార్చనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు సంతోష్ వర్మ మాట్లాడుతూ తెల్లవారుజామున స్వామివారికి రుద్రాభిషేకం



పంచామృతాలతో పూజలు నిర్వహించామని తెలిపారు. శివ అయ్యప్ప దీక్ష స్వాముల నామస్మరణ తో భక్తులు తమ భక్తుని చాటుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు చిన్న సంతోష్ పాల్గొన్నారు.

# మలక్ పేటలో న్యాయ విద్యార్థిని అనుమానస్పద మృతి

**- మలక్ పేట పోలీసు స్టేషన్ ముందు గిరిజన సంఘాల ఆందోళన**

**మహేశ్వరం, నవంబర్ 25 (నినాదం న్యూస్)**



మలక్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మూసారం బాగ్ ఓ కన్సుల్టెన్సీ ఆఫీస్‌లో పనిచేస్తున్న గిరిజన యువతి, లా విద్యార్థిని ఇస్లావత్ శ్రావ్య(20) అనుమాన స్పదస్థితిలో మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారంటూ పీఎస్ ముందు గిరిజన సంఘాల నేతలు,కుటుంబ సభ్యుల ఆందోళన చేపట్టారు. వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా కడ్తల్ పక్కన ఓ తాండకు చెందిన ఇస్లావత్ శ్రావ్య ఎల్బీనగర్ లోని మహాత్మా గాంధీ లా కళాశాలలో లా మూడవ సంవత్సరం చదువుతూ.. ఓ సీనియర్ అడ్వొకేట్ వద్ద జూనియర్‌గా ఉంటూ మలక్ పేట మూసారం బాగ్‌లోని ఓ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీలో పార్ట్ టైమ్ జాబ్ చేస్తోంది. ఆదివారం ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ యజమాని నవీన్ కార్యాలయంలో శ్రావ్య ఫాన్ కు ఉరి వేసుకొని మరణించడం జరిగింది. అయితే శ్రావ్య ది ఆత్మహత్య కాదు ,లైంగిక వేధింపులు చేసి, హత్య చేశారని గిరిజన సంఘాలు మలక్ పేట లో మెట్రో స్టేషన్ వద్ద రాస్తారోకోకు దిగారు. గిరిజన యువతి మృతి కి కారకులైన నవీన్ ను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగిన కొద్ది సేపటికే సమాచారం తెలిసిన పోలీసులు మృతదేహాన్ని వెంటనే ఎవరికి తెలపకుండా ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించడం మరింత అనుమానం కు తావిస్తోందని ఆరోపించారు.

# కుత్బుల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ కమిటీ అధ్యక్షులుగా సుభాష్

**- సుభాష్‌ను అభినందించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన ధీరజ్**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 25 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ కమిటీ అధ్యక్షులుగా సుభాష్‌ను టిపిసిసి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ ఎస్సీ కమిటీ చైర్మన్ ధీరజ్‌లు నియమించారు. ఈ సందర్భంగా సోమవారం ధీరజ్ హాజరై సుభాష్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలుతోపాటు ఆశీస్సులు అందజేశారు. అనంతరం చింతల్ డివిజన్,జీడిమెట్ల డివిజన్‌లలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ధీరజ్ సుభాష్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్సీ కమిటీ సభ్యులు అభిమానులు పాల్గొన్నారు.

# మానసాదేవి హెూమంలో కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, నవంబర్ 25 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్, ప్రగతి నగర్ లో పట్టాభి రామాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణములో గౌరీ శంకర స్వామి ఆలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని మానసాదేవి హెూమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ నాయకులు కూన శ్రీశైలం గౌడ్, బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మాడుగుల నాగఫణిశర్మలు కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్తీకమాసం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు సుమన్, పిసిసి ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి , సెక్రెటరీ ధనరాజ్ యాదవ్, అరవింద్, వెంకట్ రెడ్డి, రంగారెడ్డి, రాములు, రవీందర్, తులసీదాస్, ఉమా, జయ, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మండల స్థాయి సమస్యలు మండలాల్లోనే పరిష్కారం అవ్వాలి

**- తల్లాడ తహసీల్దార్ ప్రజావాణిలో కలెక్టర్**

**ఖమ్మం, నవంబర్25(నినాదం న్యూస్)**



మండల స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలు, మండలాల్లోనే పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టర్, తల్లాడ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తల్లాడ మండలానికి సంబంధించి కలెక్టరేట్ కు గత ప్రజావాణి లో 19 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 10 దరఖాస్తులు మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేవని తెలిపారు. దరఖాస్తుల గురించి కలెక్టర్, ఇంచార్జ్ తహసీల్దార్ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో సర్వే ప్రక్రియ పురోగతి పై ఆరా తీశారు. సర్వే తుది దశలో ఉన్నట్లు, డాటా నమోదు ప్రక్రియ జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. డాటా నమోదు నాణ్యత తో చేయాలని, సంబంధిత ఎన్యుమరేటర్లను డాటా నమోదులో భాగస్వామ్యం చేయసలని ఆయన అన్నారు. నెలాఖరుకు ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మండలంలో విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సరఫరా, ఇతర సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి సరఫరా శుద్దీకరణ, నీటి ట్యాంకులకు మెష్ షెడ్యూల్ ప్రకారం తనిఖీలు చేయాలన్నారు. పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన చేయాలని, పరిశుభ్రత, సౌకర్యాల పరిశీలన చేయాలని కలెక్టర్ అన్నారు. అధికారులు పిల్లలతో కలిసి భోజనం చేయాలని అన్నారు. స్టోర్స్ లో సరుకుల భద్రత, నాణ్యత పై తనిఖీలు చేయాలన్నారు. చలికాలం వంట చేసేప్పుడు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని, తాజా కూరగాయలు, తాజా భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. టాయిలెట్స్ ఎన్ని ఉన్నాయి, సరిపోను ఉన్నది, వాటి పరిస్థితి తనిఖీ చేయాల న్నారు. సమాచారం లేకుండా గైర్హాజరు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. మిడ్ డే మీల్స్, హాస్టళ్ల కు సరఫరా బియ్యం నాణ్యత తనిఖీ చేయాలని, నాణ్యతా లోపాలు ఉంటే తిరస్కరించేలా సంబంధిత అధికారులకు అవగాహన చేయాలన్నారు. కోడిగ్రుడ్ల సైజు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, నాణ్యతాపరంగా లేని గ్రుడ్లను తిరస్కరించాలని ఆయన తెలిపారు.మండలంలో పశు సంపద, వ్యాక్సినేషన్, చికిత్స ల విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాల దిగుబడి పెరిగేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో గ్రౌండ్ చేసిన యూనిట్లు, వాటి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. రైతు రుణమాఫీ, రైతు భీమా, ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.మండల స్థాయి అధికారులు సమన్వయ సమావేశం ఏర్పాటుచేసుకోవాలని ఆయన అన్నారు. ఒక శాఖల కాకుండా ఒక టీమ్ ల పనిచేయాలని, బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రమౌళి, ఇంచార్జ్ తహసీల్దార్ వనజ, వివిధ శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోటి దీపోత్సవం



**చౌటుప్పల్,నవంబరు25(నినాదంన్యూస్):**

శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం లో కార్తీకమాస సోమవారం సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ట్రినిటీ విద్యాలయాల సంస్థ సౌజన్యంతో కోటి దీపోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జ్ఞాన్ ప్రతిష్టాన్ చైర్మన్ గున్నా రాజేందర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి , ట్రినిటీ విద్యాలయాల చైర్మన్ కె వి బి కృష్ణ రావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల , బొబ్బిళ్ళ మురళి , గుర్రం వెంకటేశం, పోలోజు శ్రీనివాస్ చారి, గాంధీ గ్లోబల్ సభ్యులు బొబ్బిళ్ళ సంధ్య, వనం మమత, కీర్తన, జ్యోతి, సింగర్ కొండ శైలజ, పార్శీ నికిత, తూర్పునూరి భవాని, నిమ్మల అందాలు, కాసాని ఐలమ్మ పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 25 నినాదం న్యూస్**



నవంబర్ 26, 2024 న భారత రాజ్యాంగ దినోత్సవం, ప్రజాపాలన – ప్రజా విజయోత్స వాలు అన్ని గ్రామ పంచాయితీలు, జిల్లాలోని అన్ని అమృత్ సరోవర్ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ దినోత్సవం, ప్రజాపాలన – ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గుర్తించిన ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించాలని తెలిపారు. భారత రాజ్యాంగ ఆమోదించిన రోజుకు గుర్తుగా ప్రతి సంవత్సరం నవంబర్ 26న దేశ వ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు, ఉపాధిహామీ పనులు ప్రారంభించాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతిలో ఉపాధి హామీ పథకం కింద కనీసం ఒక పనిని ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు. శాసన సభ్యులు, మంత్రులు, పార్లమెంట్ సభ్యులు మరే ఇతర ప్రముఖ వ్యక్తులచే పనులు ప్రారంభించాలని ఆయన సూచించారు. ఇతరులకు ప్రేరణగా నిలిచిన వ్యక్తుల సహకారాన్ని హైలైట్ చేయడంతో పాటు ఉత్తమ సేవలు అందించిన గ్రామ పంచాయతి కార్యదర్శులకు సన్మానాలు చేయాలని తెలిపారు. నవంబర్ 26 న ఉదయం 11 గంటలకు రాజ్యాంగ పీఠికను చదవడం, పీఠిక భావజాలాన్ని కమ్యూనిటీ గ్రూపులు, ప్రభుత్వ అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో అన్ని అమృత్ సరోవర్ ప్రదేశాలలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, ఆర్డిఓ మంగీలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వావిలాలలో పునః ప్రారంభమైన కూరగాయల మార్కెట్

**-గ్రామ ప్రజల సౌకర్యం కోసమే మార్కెట్ ప్రారంభం**
**-జమ్మికుంట ఏఎంసీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం**



**జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలో అతిపెద్ద గ్రామపంచాయతీగా పేరుపొందిన వావిలాల గ్రామంలో సోమవారం కూరగాయల మార్కెట్ ను పునః ప్రారంభించిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం. సోమవారం గ్రామ పెద్దల సమక్షంలో కూరగాయల మార్కెట్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జమ్మికుంట మండలంలో అతిపెద్ద గ్రామపంచాయతీ వావిలాల అని వారు తెలిపారు. మండలంలో చివరి గ్రామం కావడం ఇక్కడి నుండి కూరగాయలకు వెళ్లాలంటే జమ్మికుంటకు సుమారు 22 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని వారు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇక్కడ కూరగాయల మార్కెట్ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వచ్ఛమైన కూరగాయలను కొనుగోలు చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకల రాజేశం మాజీ సర్పంచ్ వెంకటరమణ చారి మహేంద్ర చారి పొన్నం తిరుపతి గౌడ్ మరిది సదానందం జక్కేన శేఖర్ గౌడుగు తిరుపతి బొడ్డుపల్లి సతీష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన శివాలయం





**జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం న్యూస్) :** కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో హుజురాబాద్ మొదటి అడిషనల్ మెజిస్ట్రేట్ పద్మ సాయి శ్రీ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు మండలేముల వేణుగోపాల శర్మ జడ్జి తో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ఆలయ పరిసరాలను ఆమె పరిశీలించారు. ఆలయంలో ప్రతిరోజు అన్నదానం నిర్వహించే అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు జడ్జి పద్మ సాయి శ్రీ ని ఘనంగా సన్మానించారు. కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా పట్టణంలోని శివాలయంలో భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి బారులు తీరారు. కార్తీక సోమవారం సందర్భంగా ఆలయంలో ఉసిరిక భోజనాన్ని పలువురు దాతలు ఏర్పాటు చేయగా భక్తులు ఉసిరిక భోజనం చేశారు. ఉపవాసం ఉన్నవారికి అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. పలువురు మహిళలు భక్తిశ్రద్ధలతో దీపాలను వెలిగించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# చికిత్స పొందుతూ బాలిక మృతి



**కొమురం భీం అసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 25(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్తో నిమ్స్ లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ సోమవారం మృతి చెందింది. అక్టోబర్ 30న కలుషితాహారం తిని అస్వస్థతకు గురైన బాలికను హైదరాబాదులోని నిమ్స్ లో చేర్పించారు. వైద్యులు తీవ్రంగా శ్రమించినా 25 రోజులు వెంటిలేటర్ మీద ఉన్న శైలజ ఆరోగ్యం సహకరించకపోవడంతో సోమవారం మృతి చెందింది.

# సమగ్ర ఇంటింటి సర్వే 99 శాతం పూర్తి



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 25(నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో 99 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తయిం దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం ఎన్న్యమ రేటర్ పెద్దపల్లి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కుటుంబ వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 24వరకు 2,46,167 ఇళ్ల సర్వే పూర్తయిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 1,64, 857 ఇళ్లు (100 శాతం), పట్టణ ప్రాంతాలో81,310(97.37 శాతం) సర్వే పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పెండింగ్ సర్వే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజల నుంచి సేకరించిన సమాచారం పకడ్బందీగా భద్రపర్చాలని కలెక్టర్ తెలిపారు.

# మాలల సింహ గర్జనను విజయవంతం చేయండి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 25(నినాదం న్యూస్):** హైదరాబాద్ లో డిసెంబర్ 1న తలపెట్టిన మాలల సింహ గర్జనకు మాల, మహర్, నేతకాని మరియు ఉపకులాల వారు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలో ఆయన సమావేశం నిర్వహించారు. కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ తహసీల్దార్ సుభాష్, మాల మహానాడు కార్యకర్తలు ఎడ్ల శ్రీనివాస్, పత్తి మల్లేష్, మొగిలి వెంకటేష్, జయదేవ్, నర్సయ్య, కడారి శ్రీనివాస్, బండు రావ్ ఫుల్జెలే, కొండాగుర్లే దేవాజీ, జాడి దిలీప్ కుమార్, దుర్గం వెంకటేష్, ఏమాజీ మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలపై దృష్టి సారించాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 25(నినాదం న్యూస్):** ట్రాన్స్కో సిబ్బంది విద్యుత్ బకాయిలపై దృష్టి సారించాలని ఆసిఫాబాద్ సర్కిల్ సీనియర్ ఎకౌంటు ఆఫీసర్ లావుడే దేవిదాస్ అన్నారు. సోమవారం జిల్లాలోని కౌటాల ఉప విద్యుత్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ కౌటాల సెక్షన్ పరిధిలో పేరుకుపోయిన బకాయిలను వసూలు చేయడంపై దృష్టి సారించాలన్నారు. ఆగిపోయిన మీటర్లను, కాలిపోయిన మీటర్లను తక్షణమే బిగించాలని సిబ్బందికి సూచించారు. మొదటిసారి కౌటాల సెక్షన్ కు విచ్చేసిన ఆసిఫాబాద్ సర్కిల్ సీనియర్ ఎకౌంటు ఆఫీసర్ ను ఏఈ వీ. ప్రేమ్ కుమార్, సిబ్బంది శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ నర్సింగ్ రావు, లైను ఇన్స్పెక్టర్లు మాధవ్, ప్రవీణ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు బారికెట్స్ అందజేత



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 25 (నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పోలీస్ స్టేషన్ కు 10 బారికెట్లను క్రెడిట్ ఆక్సెస్ ఇండియా ఫౌండేషన్ వారు టౌన్ సీఐ పీ. రాజేంద్రప్రసాద్ కు అందజేశారు. సోమవారం కాగజ్‌నగర్ క్రెడిట్ ఆక్సెస్ గ్రామీణ లిమిటెడ్ క్రెడిట్ ఆక్సెస్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాద హెచ్చరికల నిమిత్తం హనుమకొండ డివిజన్, ఏపీ టీఎస్ జోన్ వారి సౌజన్యంతో అందజేశామని డివిజినల్ మేనేజర్ ఎం.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా కాగజ్‌నగర్ టౌన్ సీఐ పీ. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ కు అందించిన బ్యారికేడ్లు ఎంతో ఉపయోగపడతాయని, వాటి నాణ్యత కూడా బాగుంది అని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుధాకర్, క్రెడిట్ ఆక్సెస్ గ్రామీణ లిమిటెడ్ క్రెడిట్ ఆక్సెస్ ఇండియా ఫౌండేషన్ సభ్యులు ఏరియా మేనేజర్ చంద్రశేఖర్, బ్రాంచ్ మేనేజర్ రామేశ్వర్, ఏపి రాష్ట్ర శాఖ బృందం బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం కల్పించింది రాజ్యాంగం



**కరీంనగర్, నవంబర్ 25 (నినాదం న్యూస్):** 26 నవంబర్ 1949 రాజ్యాంగం ఆమోదించిన రోజు ప్రజల భాగస్వామ్యంతో సమన్వయంతో నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.రాజ్యాంగం మన దేశ ప్రజలందరికీ రాజ్యాంగ పీఠిక సంక్షిప్తంగా స్పష్టం చేస్తుంది. రాజ్యాంగం యొక్క సారాంశాని సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య చెప్తుంది.ప్రజలందరికీ సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం సమాన అవకాశాలు కల్పించాలని సూచించింది. కుల మత భాష ప్రాంతీయ సాంస్కృతిగా భిన్నత్వంలో ప్రజలందరూ సమానమే అనిసూచించింది.ప్రజలు రాజ్యాంగాన్ని జాతీయ గీతాన్ని జాతీయ జెండాని గౌరవించాలని తెలుపుతూ, కులము, మతము లింగము వర్ణ భేదము లేకుండా అందర్నీ గౌరవించాలని సూచించింది.ప్రభుత్వం అనుసరించాల్సిన ఆదేశ సూత్రాలను ప్రకటించి దాని కృషి చేయాలని సూచించింది. ప్రజలందరికీ రాజకీయంగా ఆర్థికంగా సామాజిక న్యాయం కల్పించి సహజ వనరులు సంపద ఏ ఒక్కరి సొత్తు కాదని దానిని దేశ సంపదగా గుర్తించి ప్రజలకు అందుబాటులో ఉంచాలనిచెప్పింది. ప్రాథమిక సూత్రాలు హక్కులు విధులు తో పాటు ఓటు హక్కును కల్పించింది. ఓటు హక్కు ద్వారా ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నిర్మించుకోవాలని ప్రజలే ప్రభుత్వమని ప్రభుత్వం ప్రజాస్వామ్య పాలన కొరకు పని చేయాలని తెలిపింది. విద్య వైద్యం ఉపాధి అవకాశాలు వివక్ష లేకుండా ప్రజలు స్వతంత్రంగా జీవించే విధంగా పాలన సాగించాలని ప్రజలందరూ హక్కుదారులని చైతన్యం ద్వారా వ్యవస్థలు కొనసాగించాలని సూచించింది. సహజ వనరులు సంపద ఏ ఒక్కరి సొత్తు కాదని అది దేశ సంపదగా గుర్తించి ప్రజలందరికీ అందుబాటులో విధంగా చూడాలని తెలిపింది. సంపద కేంద్రీకృతం కాకుండా పన్నులతో ప్రభుత్వాన్ని పాలనను కొనసాగించాలని తెలియజేసింది. కీలకమైన ప్రాథమిక హక్కులను కల్పించింది. స్వేచ్ఛ సమానత్వం లక్ష్యంగా రాజ్యాంగంలో పొందుపరిచారు. బావ ప్రకటన స్వేచ్ఛ స్వతంత్ర జీవనం పత్రికా స్వేచ్ఛ తోపాటు నివాస వసతి సేవలు న్యాయము స్వతంత్రంగా పొందే హక్కు ప్రతి పౌరుడు కి కల్పించబడ్డది. అందుకు గాను అనేక సంక్షేమ పథకాలను ఓ ప్రజలకు ఉచితాలు పథకాలు సంక్షేమం పేరా ఓటర్లను తమ వైపు తిప్పుకొని అధికారాన్ని దక్కించుకుంటున్నారు.రాజకీయంగా కులాలు మతాలు వర్గాలు పేరుతో ప్రజాస్వామ్య నిర్వీర్యం చేస్తున్నారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను ప్రజలకి ద్రాక్షగా మిగిలి పోతున్నది. రాజ్యాంగ కల్పించిన ఆదేశాలకు హక్కులకు పాలన కొనసాగుతున్నట్లు అనేక సందర్భాలలో ఆగుపడుతుంది. ప్రజలని ప్రలోభాలకు గురి చేస్తున్న పద్ధతి ఎన్నికల పోటీ జీరో కనిపిస్తుంది. రాజ్యాంగ సూత్రాలను ప్రజల సౌకర్యాన్ని మెరుగుపరిచి పేదరిక నిర్మూలనకు కృషి చేయాలి. పథకాలకు ఎరచూపి ప్రజలని ఓటర్లను తన వైపు తిప్పుకునే విధానానికి చరమగీతం పాడాలి. స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడిచిన నేటికీ ఆకలి చావులు అన్నదాత ఆత్మహత్యలు కులం వర్గం వర్ణము లింగము ప్రాంతీయ భేదాలు సమాజంలో అనేక అసమానతలు కొరవడం మనం నేటికి చూస్తూనే ఉన్నాం.

# సాంస్కృతిక సారధి చైర్‌పర్సన్ వెన్నెలకు అభినందనలు



**దౌల్తాబాద్, నవంబర్25 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్‌పర్సగా ప్రజా యుద్ధ నౌక గద్దర్ కూతురు డాక్టర్ జివి వెన్నెల నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ డాక్టర్ వెన్నెల నివాసంలో కలిసి ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానంచేసి శుభ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కళాకారుడిగా జీవితాంతం ప్రజల కోసమే పాటలు పాడుతూ ప్రజలను చైతన్య పరుస్తూ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా జనం కోసమే జీవించిన ప్రజా యుద్ధనౌక గద్దరన్న కూతురు డాక్టర్ జి వి వెన్నెలకు సాంస్కృతిక సారధి చైర్‌పర్సన్ పదవి ఇవ్వడం ద్వారా యావత్ తెలంగాణ కళాకారులందకి దక్కిన గుర్తింపుగా పేర్కొన్నారు. దేశంలోనే గొప్ప కళాకారుడు గద్దర్. ఆయన కూతురుకి ఈ పదవి దక్కడం గర్వకారణం అన్నారు. కలలకు పుట్టినిల్లు తెలంగాణ రాష్ట్రం. తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలను యావత్ ప్రపంచానికి తెలియజేసేదే కళాకారులు. అలాంటి కళాకారుల శాఖ సాంస్కృతిక సారధి చైర్‌పర్సన్‌గా డాక్టర్ జివి వెన్నెలక్క నియమితులు కావడం మహిళా లోకానికి గర్వకరణం అన్నారు. కళాకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తూ కళాకారుల చేత తెలంగాణ చరిత్రను మరింత ముందుకు తీసుకెళ్లడానికి వెన్నెలక్క కృషి చేయాలని ఆశిస్తూ ఎస్ఆర్ ఫౌండేషన్ తరపున ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జర్నలిస్ట్ పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్‌ఉమర్, ఇంతియాజ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



**హసన్‌పర్తి, నవంబర్25 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని ఎంజెఎఫ్(మాదిగ జర్నలిస్టుల ఫోరమ్) ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్‌లో జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్‌కి వినతిపత్రం అందించారు. ముఖ్యంగా గత రాష్ట్ర ప్రభుత్వము నుండి ఎలాంటి ఆదరణ లేనందున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అయినా సానుకూలంగా స్పందించి ఎంజెఎఫ్ కమిటీ సభ్యులకు ప్రభుత్వ స్థలంలో ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పుడు రాబోవు ఇందిరమ్మ పథకం వర్తింప జేసే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ హసన్ పర్తి మండల అధ్యక్షుడు సందెల రాజు, ప్రధాన కార్యదర్శి రామంచ మధుకర్, గౌరవ అధ్యక్షుడు సింగారపు బాబు, రాజారపు బిక్షపతి, రేణిగుంట్ల దుర్గాప్రసాద్, కోడేపాక శ్రీకాంత్, పోగుల రాజకుమార్, ఎర్ర కుమార స్వామి, బొక్క రాజు, జన్ను అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లో వక్స్ బోర్డ్ సమస్యను త్వరగా పరిష్కరించండి

### - ఐటీ మంత్రిని కలిసిన బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్



**మేడిపల్లి, నవంబర్25 (నినాదం న్యూస్):** వక్స్ బోర్డు విషయంపై కలెక్టర్ నివేదికను రెవిన్యూ శాఖ ద్వారా త్వరగా పరిష్కరించాలని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని కోరారు. ఈ సందర్భంగా లేక్ డవలప్మెంట్ విషయంలో ఎన్‌ఓసీ విషయం పై సంబంధిత అధికారులతో మాట్లాడారు. మేయర్ అజయ్ యాదవ్‌తో పాటు కార్పోరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు వెంకటేష్ గుప్త, తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్‌వో వాటర్ ఫిల్టర్ ప్రారంభించిన కొత్త కిషోర్ గౌడ్



**మేడిపల్లి, నవంబర్ 25 (నినాదం న్యూస్):** బోడుప్పల్ కార్పోరేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరైన త్రాగు నీటి సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ తన సొంత నిధులతో ఆర్వో వాటర్ ప్యూరిఫై వాటర్ ఫిల్టర్ ఏర్పాటుచేసి తన జన్మదినం సందర్భంగా వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించి విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి కొత్త కిషోర్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కొత్త సుశాంత్ గౌడ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్పస్వామి దీక్ష విజయవంతంగా పూర్తి

### - శబరిమలై అయ్యప్ప ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్ష



**మేడిపల్లి, నవంబర్25 (నినాదం న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ చెందిన సింగిరెడ్డి రాజారెడ్డి, తిరుమల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు శ్రీ అయ్యప్పస్వామి మాలధారణ చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో 41రోజులపాటు అయ్యప్ప స్వామి దీక్ష విజయవంతంగా పూర్తి చేసి, శబరిమల శ్రీ అయ్యప్ప స్వామిని బోడుప్పల్ భీంరెడ్డి నగర్ నుండి శబరిమల వరకు పాదయాత్ర చేసుకుంటూ అయ్యప్ప స్వామిని దర్శించుకుని స్వామి కరుణాకటాక్షాలు పొందారు.

# మహిళల రక్షణ ప్రతీఒక్కరి బాధ్యత

**- ప్రిన్సిపల్ డాక్టర్ అర్చన ప్రియదర్శిని**



**మిరుదొడ్డి, నవంబర్25 (నినాదం న్యూస్):** మహిళలపై దాడులు, అఘాయిత్యాల నిర్మూలనకు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఫలితాలు పూర్తిస్థాయిలో కనిపించడం లేదని మోడల్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ అర్చన ప్రియదర్శిని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై హింస నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవం (నవంబర్ 25) నుండి మానవ హక్కుల దినోత్సవం (డిసెంబర్ 10) వరకు ఈ అంతర్జాతీయ స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. మహిళలు బాలికలపై హింసను దాని అన్ని వ్యక్తీకరణలలో నిరోధించడం నిర్మూలించడం దీని ప్రధాన లక్ష్యం. మహిళలపై హింస నిర్మూలనా దినోత్సవాన్ని సోమవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా " మగువా ఓ మగువా " అనే పాటపై విద్యార్థుల ప్రదర్శించిన స్కిట్ పలువురిని విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం పాఠశాల విద్యార్థులకు స్త్రీల హక్కులు, స్త్రీ స్వేచ్ఛ, సమానత్వం, బాలిక శిశు సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. స్త్రీలపై మానసిక శారీరక దాడులకు పాల్పడే వారిపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలన్నారు. ప్రతిఒక్కరికి ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించడం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. తల్లిగా చెల్లిగా బిడ్డగా భార్యగా స్నేహితురాలుగా సమాజంలో స్త్రీ స్థానాన్ని, గౌరవాన్ని పదిలంగా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కరాటే జూడో వంటి ఆత్మ రక్షణ విద్యలు నేర్చుకోవడం ద్వారా ప్రతి మహిళ తనను తాను రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్**



**నర్సింహులపేట, నవంబర్25 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మహబూబాబాద్‌లో చేసినటువంటి వ్యాఖ్యలను నర్సింహులపేట కాంగ్రెస్ మండల పార్టీ తరఫున ఖండిస్తున్నట్టు మండల అధ్యక్షుడు జినుకల రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాజీ శాసనసభ్యుడు రెడ్యా నాయక్ పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. లగాచర్లలో జరిగినటువంటి సమస్యను రెడ్యానాయక్ తన కూతురు అయినటువంటి కవిత మహబూబాబాద్‌లో ధర్నాలు చేస్తూ రైతులను రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేస్తున్నారని నాడు కాంగ్రెస్ పార్టీ పెట్టిన భిక్షతో అనేక రకాల పదవులు అనుభవించి, ఐదు తరాలు తినే అంత ఆస్తులు సంపాదించి కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు వదిలేసితన సొంత ఆస్తులు కాపాడుకుంటానికి పార్టీ మారిన రెడ్యానాయక్ రేవంత్ రెడ్డిని దూషించే స్థాయి కాదని తెలిపారు. రైతులకు మద్దతు ధరతో పాటుగా 500 రూపాయల బోనస్ వారి అకౌంట్లో పడుతున్నది ఆ విషయం రెడ్యానాయక్‌కు కనిపిస్తలేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్రి లింగారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్, సీనియర్ నాయకుడు పోలేపల్లి రజనీకాంత్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు గుండ గాని వెంకన్న, కౌసల్య దేవిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు చల్ల మధుకర్ రెడ్డి, చిర్ర సతీష్, కాసా యాకన్న, యాదగిరి, ఉపేందర్ పాల్గొన్నారు.

## కొత్త కిషోర్ గౌడ్‌కు జన్మదిన

# శుభాకాంక్షలు తెలిపిన మేకల శ్రీనివాస్ గౌడ్

**- జన్మదిన వేడుకలకు హాజరైన కమిటీ సభ్యులు, నాయకులు**



**మేడిపల్లి, నవంబర్25(నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు కొత్త కిషోర్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్ఐఎన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ అధ్వర్యంలో కాలనీ సభ్యులతో కలిసి కిశోర్ గౌడ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మేకల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కిషోర్ గౌడ్ ప్రజాసేవ నాయకత్వం బోడుప్పల్ అభివృద్ధికి ఎంతో సహాయపడిందని ఆయన ప్రజల మధ్య ఎప్పటికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. గ్రామ అభివృద్ధిలో ఆయన పాత్రను ప్రశంసిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నంగునూరు నాగరాజు, కోశాధికారి ఎలుగు సురేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## మాజీ ఎంపీటీసీని పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త



**అక్బర్ పేట/భూంపల్లి, నవంబర్25 (నినాదం న్యూస్):** అధైర్య పడొద్దు తాము అంతా అండగా ఉన్నామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఇటీవలే తేనెటీగలు దాడిలో గాయాలైన అక్బర్‌పేట భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామ ఎంపీటీసీ బాల మల్లేశం గౌడ్‌ను సోమవారం మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో వారి నివాసంలో పార్టీ నాయకులతో కలిసి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవల విద్యుతఘాతంతో మృతి చెందిన ఫకీర్ పాషా కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు పంజాల శ్రీనివాస్ గౌడ్, జిడిపల్లి రవి, లింగాల వెంకట్ రెడ్డి, తోట కమలాకర్ రెడ్డి, అంజిరెడ్డి, తుమ్మల బాలరాజు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సామాజిక సర్వేలో పాల్గొన్న తాజా మాజీసర్పంచ్



**అక్బర్‌పేట, భూంపల్లి, నవంబర్25 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆర్థిక సామాజిక సర్వే కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని బేగంపేట తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్ పిలుపునిచ్చారు. సోమవారం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో తన స్వగృహంలో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో ఏన్యుమరేటర్‌కి వారి కుటుంబ వివరాలు అందజేశారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం కోసమే ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపట్టిందని వారు తెలిపారు. ఈ సర్వేకు నియోజకవర్గంలోని ప్రజలందరూ సహకరించాలని సూచించారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థికసహాయం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్



**సిద్దిపేట జిల్లా, నవంబర్25 (నినాదం న్యూస్):** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో గత వారంరోజుల క్రితం నరిగే సత్తయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బీసీ సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసహాయం అందజేశారు. నరిగే కరుణాకర్, నరిగే కనకయ్య, నరిగే మల్లేశం, మహేష్ ఉన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరుకు కృషిచేయండి

**ధర్మపురి, నవంబర్25 (నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లాలోని ధర్మపురి నియోజక వర్గంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను సోమవారం తెలంగాణ రాష్ట్ర పాలిటెక్నిక్ విద్యార్థుల జేఏసీ చైర్మన్ మేకల అక్షయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) 2025 - 2026 విద్యా సంవత్సరం నుండి ప్రారంభించదలచుకున్న నూతన పాలిటెక్నిక్ కళాశాలల ఏర్పాటుకు



సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడానికి నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రస్తుత నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు అవసరమైన అనుమతుల మంజూరు చేస్తూ.. జీవో ఉత్తర్వులు విడుదల చేయించి ధర్మపురి నియోజక వర్గ పరిధిలోని విద్యార్థిని విద్యార్థులకు సాంకేతిక విద్యను అభ్యసించడానికి అవకాశం కల్పించాలని కోరుతూ.. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజక వర్గ శాసన సభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను జగిత్యాల జిల్లాలోని ధర్మపురి పట్టణ కేంద్రంలో గల స్థానిక ధర్మపురి నియోజక వర్గ శాసన సభ్యుడి క్యాంపు కార్యాలయం యందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజక వర్గ శాసన సభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను, తెలంగాణ రాష్ట్ర పాలిటెక్నిక్ విద్యార్థుల జేఏసీ చైర్మన్ మేకల అక్షయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి తమ వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెంటనే సానుకూలంగా స్పందిస్తూ ధర్మపురి నియోజక వర్గ పరిధిలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన తన హామీ ఇచ్చినట్లు మేకల అక్షయ్ కుమార్ మీడియాకు తెలిపారు.వారితో పాటు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, విద్యార్థిని విద్యార్థులు, స్థానిక ప్రజలు, సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

# చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**సిద్దిపేట జిల్లా, నవంబర్25 (నినాదం న్యూస్):** సిద్దిపేట జిల్లా చేర్యాల మానవ సమాజ మనుగడలో ప్రజల ప్రతిష్టలను కాపాడేది చేనేత వస్త్ర పరిశ్రమ అని దీన్ని గత పది సంవత్సరాల కాలంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మోడీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా చేనేత పరిశ్రమను, చేనేత సహకార సంఘాలను మనుగడ లేకుండా కార్పోరేటీ కరణ పేరుతో మొత్తం చేనేత వస్త్ర పరిశ్రమను భ్రష్టు పట్టించిందన్నారు. నేడు నేతన్నలు పని లేక ప్రభుత్వం ఆదుకోని పరిస్థితుల్లో దుర్భర జీవితాలను గడుపుతూ ఆకలి చావులకు బలి అవుతూ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి తెలంగాణలో దాపురించిందని దీన్ని ఎదిరించడం కోసం చేనేత కార్మికులంతా సంఘటితమై పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్ పిలుపునిచ్చారు. చేనేత కార్మికుల స్థితిగతులను పడుతున్న ఇబ్బందులను అధ్యయనం చేయడం కోసం సోమవారం రోజున సిద్దిపేట జిల్లా చేర్యాల చేనేత సహకార సంఘం కార్మికులను కలిసి మాట్లాడడం జరిగింది. చేర్యాల చేనేత సహకార సంఘంలో పనిచేస్తున్న నేత కార్మికులతో సమస్యలను అడిగి తెలుసుకుని. ఈ సందర్భంగా వనం శాంతి కుమార్ మాట్లాడుతూ.. నేడు అభివృద్ధి చెందాల్సిన చేనేత పరిశ్రమను కావాలని పని కట్టుకొని కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా అనేక పథకాలను నిర్వీర్యం చేస్తూ చేనేత పరిశ్రమను కార్పోరేట్లకు కట్టబెట్టే కుట్ర పన్నుతున్నదని ఇందులో భాగంగా నేడు చేనేత కార్మిక సహకార సంఘాలు పూర్తిగా దివాలా అయిపోయాయని మగ్గాలపై వస్త్రాలను నేస్తున్న చేనేత కార్మికులకు నూలు అందించే విషయంలో జాప్యం జరుగుతుందని పొద్దంతా పనిచేసిన కూలి గిట్టుబాటు కావడం లేదని గత అనేక సంవత్సరాల క్రితం నుండి ఉన్న కూలి ఏమాత్రం పెంచక పోవడంతో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా పెంచాలని, అతి తక్కువ కూలి రేటుకు 36 చొప్పున ఇవ్వడంతో తమ కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని చేతినిండా పని దొరకకపోవడం కూలి గిట్టుబాటు కాకపోవడం వల్ల ఈ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కాకపోవడం వల్ల ఈ నేత పనికి నేటి యువతరం దూరంగా ఉండడం వల్ల ప్రభుత్వాల ప్రోత్సాహకం ఏమాత్రం అందకపోవడం వల్ల చేనేత పరిశ్రమ మూతపడే ప్రమాదం ఉన్నా దని సాంప్రదాయంగా వస్తున్న చేనేత పరిశ్రమను కాపాడుకోవాల్సిన బాధ్యత చేనేత సహకార సంఘాలకు చేయూతనివ్వాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నదని కేంద్ర ప్రభుత్వం ఈ పరిశ్రమను దివాలా తీయించాలనే సంకల్పంతో ములిగే నక్కపై తాటికాయ పద్ద చందంగా చేనేత వస్త్రాలపై, నులుపై జీఎస్టీని విధించడం నేత కార్మికుల సంక్షేమ బోర్డుకు నిధులు కేటాయించకపోవడం గత ప్రభుత్వాలు తెచ్చిన ప్రభుత్వ పథకాలను నిర్వీర్యం చేయడం జరుగుతుందని వెంటనే చేనేత పరిశ్రమ కార్మికుల ఉపాధి సంక్షేమ అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలని, సంక్షేమ బోర్డుకు 1000 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని ప్రతి చేనేత కార్మికునికి ఐదు లక్షల రూపాయలు పెట్టుబడి సహాయం అందించాలని, త్రిఫ్ట్ పండు పథకాన్ని తిరిగి కొనసాగించాలని, నూలు, రంగుల సబ్సిడీ పథకం నగదు బదిలీ కొనసాగించాలని, ఇల్లు లేని చేనేత కార్మికులకు హౌస్ కం వర్క్ షెడ్ పథకాన్ని పునరుద్ధరించాలని, ఆరోగ్య భీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని, చేనేత రుణాలు మాఫీ చేయాలని, చేనేత సహకార సంఘాలలో నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేసి నిధులను విడుదల చేయాలని, చేనేత సహకార సంఘాలకు టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలని ఈ సమస్యల పరిష్కారానికి చేనేత కార్మికులు ఏకమై పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం మాజీ అధ్యక్షుడు బడుగు శంకరయ్య, రాష్ట్ర కార్యదర్శి ముష్యం నరహరి, వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొంగరి వెంకట మావో, పాము బాల నర్సయ్య, వెంకటేశం, చక్రపాణి, రామచంద్రం, యాదగిరి, గంధాల బాలు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసమాజ్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా

**సిద్దిపేటజిల్లా, నవంబర్25 (నినాదం న్యూస్):** సిద్దిపేట జిల్లా ప్రజలకి విద్య, వైద్యము, ఉపాధి, భూమి, ఇల్లు కావాలని కోరుతూ ధర్మసమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బోయిని సదన్ మహారాజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కోటి మంది ప్రజలకు విద్యా వైద్యం ఉపాధి ఇల్లు భూమి ఈ ఐదు సమస్యలు ప్రధానంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు 5 ఐదు డిమాండ్లను ఉంచుతున్నట్లు తెలిపారు. 1) ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలి. 2)



ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం ప్రతి గ్రామంలో ఆధునిక ఆసుపత్రిని నిర్మించాలి. 3) ప్రజలందరికీ ఉపాధిని కల్పించాలి. 4)అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం ఉన్న ఎకరం భూమిని ఇవ్వాలి. 5) అర్హులైన వారందరికీ 200 వందల గజాలు నాలుగు గదులు ఇల్లు నిర్మించాలి. ఐదు పథకాలకు మహాత్మ పూలే, అంబేద్కర్, సాహు మహారాజ్, కాన్షీరామ్ మహనీయుల పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసినప్పుడు మాత్రమే పేద ప్రజల జీవితాల్లో మార్పు ఉంటుంది అని ఆ దిశగా ప్రభుత్వం పని చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవిబాబు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షుడు చందు, నాయకుడు వేముల ప్రసన్న, డీబీ రాజు, జుర్రు సుధాకర్ యాదవ్ వద్దిరాల సతీష్ పాల్గొన్నారు.

## ఉసిరి చెట్టు క్రింద దీపారాధన చేసి వనభోజనాలు ఎందుకు చేస్తారో తెలుసా!

## - తిరుమల మనోహర చార్య

**శామీర్‌పేట, నవంబర్25 (నినాదం న్యూస్):** కార్తీకమాసం వచ్చిందంటే చాలు వనభోజనాల కోసం ఉసిరిచెట్టు ఎక్కడవుందా అని జనులు అన్వేషిస్తుంటారు. ఈ మాసంలో ఎంతో పవిత్రమె నదిగా పూజించే ఉసిరి చెట్టు కింద ఒక్క పూటైన భోజనం చేయాలన్నది హైందవ సంప్రదాయం అని తిరుమల మనోహర ఆచార్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందుబా టులో చెట్టు లేకపోతే దాని కొమ్మయినా వెంట



తీసుకువెళ్ళి కార్తీకమాసం వచ్చిందంటే చాలు వనభోజనాల కోసం ఉసిరిచెట్టు ఎక్కడవుందా అని జనులు అన్వేషిస్తుంటారు. ఈ మాసంలో ఎంతో పవిత్రమైనదిగా పూజించే ఉసిరి చెట్టు కింద ఒక్క పూటైన భోజనం చేయాలన్నది హైందవ సంప్రదాయం. అందుబాటులో చెట్టు లేకపోతే దాని కొమ్మయినా వెంట తీసుకువెళ్ళి మరీ భోజనం చేస్తుంటారు. ఎందుకంటే కార్తీకమాసంలో శ్రీ మహావిష్ణువు, లక్ష్మీ దేవి ఇద్దరూ కొలువై ఉంటారన్నది విష్ణుపురాణ కథనం. ఉసిరిని భూమాతగాను కొలుస్తారు. దేవదానవ సంగ్రామంలో కొన్ని అమృత బిందువులు పొరపాటున భూమ్మీద పడటంతో పుట్టిందే ఉసిరి అన్నది ఓ కథనం. ఏది సకల మానవాళిని రక్షిస్తుందనీ విశ్వసిస్తారు. వృద్ధాప్యాన్ని దరిచేరనివ్వని ఔషధ మొక్కలలో ఉసిరికి ఉసిరే సాటి అని చెపుతుంది. చరకసంహిత. అందుకే ప్రతి వ్యక్తీ తన జీవితకాలంలో ఐదు ఉసిరి చెట్లు నాటాలని వేదపండితులు చెబుతుంటారు. సూత మహర్షి మునులందరితో కూడి నైమిశారణ్యంలో కార్తీక పౌర్ణమి నాడు ఉసిరి చెట్టు క్రింద వనభోజనాలను చేసినట్లు కార్తీక పురాణంలో వర్ణించబడినది. ఉసిరి చెట్టు అనేక ఔషధ గుణాలను కల్గిన వృక్షం మరియు దామోదరునికి (శ్రీహరికి) అత్యంత ప్రీతిపాత్రమైన వృక్షం. అందుకే వనభోజనాలకు ఉసిరి చెట్టు నీడ శ్రేష్టం. వనభోజనాల ప్రారంభానికి ముందు, ఉసిరి చెట్టు మొదట్లో విష్ణుమూర్తి పటాన్ని లేదా విగ్రహాన్ని ఉంచి, పూజించి ఆ తరువాత ఆనందంగా పెద్దలు, పిల్లలు, బంధువులు, మిత్రులతో కలసి వనభోజనాలను చేస్తారు. శ్రీకృష్ణ భగవానుడు తన సోదరుడు బలరాముడితోను తోటి గోప బాలకులతో కలసి ఉసిరి మొదలైన మహా వృక్షాల నీడన యమునా నదీ తీరాన, బృందావనంలో అత్యంత ఆనందంగా వనభోజనాలను చేసాడని భాగవతంలో వర్ణించబడినది. ఉసిరిచెట్టు క్రింద శ్రీమహావిష్ణువును ఉసిరికాయలతో దీపారాధన చేసేవారిని చూడటానికి యమునికి కూడ శక్తి చాలదట. ఉసిరి చెట్లు ఉన్నతోటలో వనభోజనాలు చేస్తే వారి మహాపాతకాలు సైతం తొలగిపోతాయి. ధాత్రి అంటే ఉసిరిక. ఉసిరిక లక్ష్మీదేవికి ఆవాసమై ఎంతో ఇష్టమైనది. కార్తీకమాసంలో ఈ ఉసిరిక వృక్షం కింది భోజనం చేయడం ఎంతో అదృష్టాన్నిస్తుంది. ఉసిరి వృక్షం మొదట్లో ధాత్రీదేవిని, దామోదర స్వామిని పూజించి, మధుర పదార్థాలను నివేదించాలి. బంధుమిత్రులతో కలిసి ఉసిరిక చెట్టు ఉన్న వనంలో భోజనాలు చేయడం వనభోజనాలుగా ప్రసిద్ధి. ఉసిరి చెట్టుమీద ఈ కార్తీక మాసంలో నారాయణుడుంటాడనీ అందుకనే ఆ చెట్టుని ధాత్రీ నారాయణుడుగా భావించి పూజ చెయ్యాలనీ శాస్త్రాల్లో చెప్పారు. ఉసిరి చెట్టుకి ఎనిమిది వైపులా దీపాలు పెట్టి ఎనిమిది ప్రదక్షిణలు చెయ్యాలని, ఈ ఉసిరి పత్రితో విష్ణువుకి పూజ చేయాలని పెద్దలు అంటుంటారు. ఈ కాలంలోనే ఉసిరి కాయలు బాగా వస్తాయి. ఉసిరి మన ఆరోగ్యానికి సంజీవినిలాంటిది. రోజూ ఉసిరి ఏదో ఒక రూపంలో మనం తినాలి. ఇందులో షడ్రుచులలోని చేదు తప్ప మిగతా ఐదు రుచులు వున్నాయి. ఇది మన జీర్ణశక్తిని కాపాడుతుంది. మన శరీర ఉష్ణోగ్రత తగ్గిస్తుంది. శరీరంలో సమతుల్యం తీసుకువస్తుంది. ఈ చెట్టుగాలి కూడా చాలా మంచిది. అందుకే ఈ నెలలో ఈ చెట్టు దగ్గర దీపాలు, పూజలు, ప్రదక్షిణలు, వనభోజనాలు అంటూ ఎక్కువసేపు ఈ చెట్టుదగ్గర గడపాలని అన్నారు.

## శివనామస్మరణలతో మారు మోగిన శివాలయాలు

**శామీర్‌పేట, నవంబర్25 (నినాదం న్యూస్):** కార్తీక సోమవారం సందర్భంగా సోమవారం ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని అలియాబాద్, మజీద్‌పూర్ శివాలయంలో లక్ష్మాపూర్ మరకత రామలింగేశ్వర స్వామి ఆలయంలో తూంకుంట మున్సిపాలిటీ శివాలయాలు శివనామ స్మరణతో మార్మోగాయి. శివాలయాల వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అన్నప్రసాదా వితరణకు భక్తులకు అధికసంఖ్యలో పాల్గొన్నారు. శివాలయాలకు పెద్ద భక్తులు అధికసంఖ్యలో శివలింగాలకు రుద్రాభిషేకం, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# భారత రాజ్యాంగ మాతృమూర్తులు...

**భారత రాజ్యాంగం...భారతీయత అంతరాత్మ! స్వేచ్ఛకు పట్టం కట్టింది.సమానత్వానికి సమున్నత పీఠం వేసింది. సౌభ్రాతృత్వానికి బ్రహ్మరథం పట్టింది. 389 సభ్యుల ఆలోచనల సమాహారంగా.. ప్రాణంపోసుకుంది. అందులో పదిహేనుమంది మహిళలామణులు. ఆ స్వరాలు ప్రశ్నించాయి, పట్టుబట్టాయి. మెప్పించాయి, ఒప్పించాయి . మన రాజ్యాంగ రచనకు రెండు సంవత్సరాల 11 నెల 18 రోజుల సమయం పట్టింది. 60 దేశాల రాజ్యాంగాలను రాజ్యాంగ పరిస్థితి పరిశీలించి. 64 లక్షల ఖర్చుతో భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగింది. 75 వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ రచనలో మహిళల పాత్రను స్మరించుకుందాం...**

**కమలా చౌదరి:** కమలా చౌదరి లక్నోలో జన్మించారు. ఆడపిల్లల చదువు విషయంలో కుటుంబ కట్టుబాట్లను అధిగమించి హిందీ సాహిత్యంలో రత్న, ప్రభాకర్ పరీక్షలు పాసయ్యారు. భారత స్త్రీలు నిత్య జీవితంలో ఎదుర్కొనే అంశాలపై అనేక రచనలు చేశారు. భారత జాతీయ కాంగ్రెస్‌లో చురుగ్గా పనిచేశారు. యువతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఖాదీ, కుటీర పరిశ్రమల స్థాపన దిశగా దృష్టి సారించారు కమల. శాసనోల్లంఘనలో పాల్గొన్నారు. ఎన్నోసార్లు జైలుకు వెళ్లారు. 1946లో యునైటెడ్ ప్రావిన్సెస్ (ఉత్తరప్రదేశ్) నుంచి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. 1947 1952 మధ్యకాలంలో ప్రొవిజనల్ పార్లమెంట్‌లో సభ్యురాలిగా ఉన్నారు. 1962లో ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆంఛే ఖులీ, సూరియా, స్వప్న, సాధనా కా ఉన్మాద్, ఉన్మాద్, పిక్‌నిక్, యాత్ర తదితరాలు కమలా చౌదరి ప్రసిద్ధ రచనలు.

**మాలతీ చౌదరి:** కలకత్తాలో జన్మించారు. పదహారో ఏట బ్రిటిష్ ప్రభుత్వం ఆధ్వర్యంలోని విద్యాసంస్థల్లో చేరడానికి నిరాకరించారు. శాంతినికేతన్‌లో చేరారు. గురుదేవ్ రవీంద్రనాథ్ టాగూర్ ప్రభావం మాలతి మీద అపారం. అణగారిన వర్గాలకు సేవ చేయడానికి ఒరిస్సాకు చేరుకున్నారు. స్వతహాగా ఆమె మార్క్సిస్ట్. స్వాతంత్ర్య పోరాటంలో పలుమార్లు జైలుశిక్ష అనుభవించారు. భర్త నబకృష్ణ చౌదరితో కలిసి కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ ఒరిస్సా శాఖను నిర్వహించారు. 1934లో గాంధీజీ ఒరిస్సా పాదయాత్రలో భాగ మయ్యారు. జమీందారులు, వడ్డీ వ్యాపారుల పీడనకు వ్యతిరేకంగా రైతుల తరఫున కృషక్ ఆందోళన్‌కు నాయకత్వం చేపట్టారు. ఒరిస్సా రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారు. జమీందారీ వ్యవస్థ రద్దు కోసం కృషి చేశారు. ఒరిస్సా నుంచి కాంగ్రెస్ తరఫున మాలతీ చౌదరి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. అయితే అదే ఏడాది తన రాజ్యాంగ సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

**సుచేతా కృపలానీ:**భారతదేశంలో తొలి మహిళా ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోయారు సుచేతా కృపలానీ. తను హర్యానాలోని అంబాలాలో జన్మించారు. బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో రాజ్యాంగ చరిత్ర బోధించారు. స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య జేబీ కృపలానీని పెళ్లి చేసుకున్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. ఒక ఏడాదిపాటు నిర్బంధానికి గురయ్యారు. యునైటెడ్ ప్రావిన్సెస్ నుంచి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. జాతీయ పతాకం కోసం నియమించిన సంఘంలో సభ్యురాలిగా ఉన్నారు. ఈ సంఘమే రాజ్యాంగ సభకు మొదటగా జాతీయ పతాకాన్ని నిర్ణయించి, ప్రదర్శించింది. దేశ విభజన సమయంలో బెంగాల్‌లో అల్లర్లు జరిగినప్పుడు గాంధీజీ వెంట అక్కడికి వెళ్లారు సుచేత. దేశ విభజనలో నిరాశ్రయులైన వారికి పునరావాసం కల్పించడానికి కృషిచేశారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా సేవలందించారు. 'సుచేత-ఎన్ అన్ ఫినిష్డ్ ఆటోబయోగ్రఫీ' ఆమె ఆత్మకథ.

**లీలా రాయ్:** స్ఫూర్తిదాయక మహిళ.. లీలా రాయ్. అస్సాంలోని గోల్పాడాలో జన్మించారామె. ఢాకా విశ్వవిద్యాలయం నుంచి ఎంబీయే చేసిన తొలి మహిళ తనే. లీల చొరవతోనే ఢాకా యూనివర్సిటీలో మహిళలకు సాయంకాలం తరగతులు ప్రారంభించారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో, ఇతర సామాజిక, రాజకీయ పోరాటాల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనేలా ప్రేరేపించారు. మహిళల కోసం ప్రత్యేక విద్యాసంస్థల ఏర్పాటుకు కృషి చేశారు. 1923లో దీపాలీ సంఘం స్థాపించారు. ఇందులో మహిళలకు నాయకత్వ నైపుణ్యాలు బోధించారు, శారీరక దృఢత్వ శిక్షణ ఇప్పించారు. మహిళలు ఖద్దరు వడకడానికే పరిమితం కాకుండా ఉద్యమంతో మరింతగా మమేకం కావాలని కోరుకున్నారు. సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఫార్వర్డ్ బ్లాక్ కేంద్ర కార్యవర్గంలో సభ్యురాలయ్యారు. బెంగాల్ శాసన సభ నుంచి లీలా రాయ్ రాజ్యాంగసభకు ఎన్నికయ్యారు. అయితే, దేశ విభజనకు నిరసనగా తన సభ్యత్వానికి రాజీనామా చేశారామె.

**దుర్గాబాయి దేశ్‌ముఖ్:** స్వాతంత్ర్య పోరాటంలో మహిళలు అనగానే.. తెలుగువారికి వెంటనే గుర్తుకొచ్చే పేరు దుర్గాబాయి దేశ్‌ముఖ్. ఆంధ్ర మహిళా సభ స్థాపకురాలిగా ప్రసిద్ధి చెందిన గుమ్మడిదల దుర్గాబాయి రాజమండ్రిలో జన్మించారు. పన్నెండో ఏట నుంచే స్వాతంత్ర్య పోరాటంలో భాగమయ్యారు. పద్నాలుగో ఏట కాకినాడలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశాల్లో వలంటీర్‌గా చురుగ్గా పనిచేశారు. 1930లో మద్రాసులో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. ఫలితంగా, బ్రిటిష్ ప్రభుత్వం ఆమెను అరెస్టు చేసింది. జైలులో ఉన్నప్పుడే ఇంగ్లిష్ మీద పట్టు సాధించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ చేశారు. ఆ తర్వాత మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్ర పట్టా అందుకున్నారు. కొన్నాళ్లు అక్కడే ప్రాక్టీస్ చేశారు. తెలుగు యువతులకు విద్యతోపాటు వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వడం కోసం ఆంధ్ర మహిళా సభను స్థాపించారు. 'ఆంధ్ర మహిళ' అనే పత్రికను కూడా నడిపారు. 1946లో మద్రాసు ప్రావిన్స్ నుంచి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. జాతీయ భాష, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, మానవ అక్రమ రవాణా మొదలైన విషయాల్లో రాజ్యాంగ సభ చర్చల్లో తనదైన ముద్రవేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ బోర్డ్, నేషనల్ కౌన్సిల్ ఫర్ వుమెన్స్ ఎడ్యుకేషన్, ప్లానింగ్ కమిషన్ మొదలైన కీలకమైన సంఘాల్లో సభ్యురాలిగా ఉన్నారు.

**హంసా జీవరాజ్ మెహతా:** 1947 ఆగస్టు 15.. పార్లమెంట్ సెంట్రల్ హాలులో జరిగిన సమావేశంలో రాజ్యాంగ సభకు జాతీయ పతాకాన్ని అందించిన వ్యక్తిగా హంసా జీవరాజ్ మెహతా చరిత్రలో నిలిచిపోయారు. హంస గుజరాత్‌లో జన్మించారు. బరోడా కాలేజీలో తత్వశాస్త్రం అభ్యసించారు. ఇంగ్లండ్‌లో జర్నలిజం, సోషియాలజీ చదివారు. సరోజినీ నాయుడు స్వయంగా హంసా మెహతాను మహాత్మా గాంధీకి పరిచయం చేశారు. 1937లో బొంబాయి శాసన మండలికి ఎన్నిక కావడంతో ఆమె రాజకీయ జీవితం ప్రారంభమైంది. ఈ ఎన్నికల్లో మహిళలకు రిజర్వ్ చేసిన స్థానాన్ని కాదని, జనరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేయడం హంస ఆత్మవిశ్వాసాన్ని చాటుతుంది. ఆల్ ఇండియా వుమెన్స్ కాన్ఫరెన్స్ అధ్యక్షురాలిగానూ బాధ్యతలు స్వీకరించారు. సమానత్వం, పురుషులతో సమాన హక్కులు డిమాండ్ చేశారు. బొంబాయిలోని ఎస్ఎన్‌డీటీ మహిళా విశ్వ విద్యాలయానికి తొలి మహిళా ఉపకులపతిగా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున బొంబాయి నుంచి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. మహిళల హక్కులు, ఉమ్మడి పౌర స్మృతి, రిజర్వేషన్లు తదితర అంశాలపై రాజ్యాంగ సభలో చర్చించారు.

**అమ్ము స్వామినాథన్:** కేరళలోని పాలక్కాడ్‌లో జన్మించారు. ఇంగ్లిష్ నేర్చుకుని మద్రాస్ వెళ్లిపోయారు. అక్కడే రాజకీయాలు, మహిళల హక్కుల ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. 'మద్రాసులో వుమెన్స్ ఇండియా అసోసియేషన్' స్థాపనలో కమలాదేవి ఛటోపాధ్యాయ, అనీబిసెంట్, ముత్తులక్ష్మి రెడ్డియార్‌తో కలిసి పనిచేశారు. వుమెన్స్ ఇండియా అసోసియేషన్.. బాల్య వివాహాలు, దేవదాసీ వ్యవస్థ లాంటి సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా కృషిచేశారు. పురుషులతో సమానంగా స్త్రీలకూ ఓటు హక్కు కల్పించాలంటూ మాంటేగ్ చెమ్స్‌ఫర్డ్ కమిషన్, సౌత్‌బరో కమిషన్లకు విజ్ఞాపనలు సమర్పించారు. అమ్ము స్వామినాథన్ క్విట్ ఇండియా ఉద్యమంలో జైలు శిక్ష అనుభవించారు. ఆ తర్వాత, మద్రాస్ నియోజకవర్గం నుంచి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. సభలో ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాల గురించి విస్తృతంగా చర్చించారు. ఆ తర్వాత కూడా రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారు.

**దాక్షాయణీ వేలాయుధన్:** దళిత హక్కుల నాయకురాలు దాక్షాయణి కేరళలోని కొచ్చిన్ సమీపంలో ఉన్న బోల్గట్టి దీవిలో జన్మించారు. తీవ్రమైన కుల వివక్షను ఎదుర్కొన్న పులయ కులంలో పుట్టిన దాక్షాయణి.. ఆ సమూహం నుంచి విద్యావంతురాలైన తొలి మహిళ. పై వస్త్రం ధరించిన తొలి మహిళ కూడా ఆమే. త్రిస్సూర్‌లో ఉపాధ్యాయురాలిగానూ పనిచేశారు దాక్షాయణి. ఉప్పు సత్యాగ్రహంతో స్వాతంత్ర్యోద్యమం వైపు ఆకర్షితురాలయ్యారు. ట్రావెన్‌కోర్ ప్రభుత్వం దాక్షాయణిని కొచ్చిన్ నుంచి రాజ్యాంగ సభకు నామినేట్ చేసింది. నాటి సభలో ఆమె ఏకైక దళిత మహిళ. అప్పటికి తనకు 34 ఏండ్లే. దళితులకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు దాక్షాయణి డాక్టర్ అంబేద్కర్‌కు బాసటగా నిలిచారు. అంటరానితనం, రిజర్వేషన్లు, దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు మొదలైన విషయాల గురించి విలువైన సూచనలు చేశారు. ఎన్నికలు జరిగి తొలి లోక్‌సభ ఏర్పడే వరకు దాక్షాయణి, ఆమె భర్త వేలాయుధన్ ప్రొవిజనల్ పార్లమెంట్‌లో సభ్యులుగా ఉన్నారు. పార్లమెంట్‌లో సభ్యులైన తొలి దళిత దంపతులు వీరిద్దరే. మహిళా సాధికారతకు కృషి చేసిన వారికి కేరళ ప్రభుత్వం దాక్షాయణి వేలాయుధన్ పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నది.

**సరోజినీ నాయుడు:** స్వాతంత్ర్య సమర యోధురాలు, కవయిత్రి సరోజినీ నాయుడు. ఆమె హైదరాబాద్‌లో జన్మించారు. లండన్‌లో ఉన్నత విద్య అభ్యసించారు. భారత్‌కు తిరిగి వచ్చిన తర్వాత స్వాతంత్ర్య పోరాటంలో తనదైన పాత్ర పోషించారు. 1925లో కాంగ్రెస్ తొలి భారతీయ మహిళా అధ్యక్షులుగా వ్యవహరించారు. హోమ్‌రూల్, సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహాల్లో పాల్గొన్నారు. రెండో రౌండ్ టేబుల్ సమావేశాలకు వెళ్లారు. బీహార్ నుంచి రాజ్యాంగ సభకు ప్రాతినిధ్యం వహించారు. రాజ్యాంగ రూపకల్పనలో.. జాతీయ పతాకం విషయంలో ఏర్పాటైన ఉప సంఘంలో సభ్యురాలిగా ఉన్నారు. సభలో తనదైన శైలిలో జాతీయ పతాకం ప్రాధాన్యం వివరించారు.

**విజయలక్ష్మీ పండిట్:** విజయలక్ష్మీ పండిట్ అలహాబాద్‌లో జన్మించారు. జాతీయవాద నాయకుడు మోతీలాల్ నెహ్రూ, స్వరూపరాణి తల్లిదండ్రులు. స్వతంత్ర భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ తోబుట్టువు ఆమె.అలహాబాద్ మున్సిపాలిటీలో కౌన్సిలర్‌గా మొదలైన విజయలక్ష్మి రాజకీయ ప్రస్థానం ఐక్యరాజ్య సమితి వరకు సాగింది. 1937 1939 యునైటెడ్ ప్రావిన్సెస్ శాసనసభలో స్థానిక సంస్థలు, ప్రజారోగ్య మంత్రిగా పనిచేశారు. భారతదేశంలో మంత్రి పదవి చేపట్టిన తొలి మహిళగా చరిత్రలో నిలిచిపోయారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక.. దౌత్యవేత్తగా మారిపోయారు. ఐక్యరాజ్య సమితిలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు. వివిధ దేశాల్లో భారత రాయబారిగా సేవలందించారు. ఐక్యరాజ్య సమితి సాధారణ సభకు ఎన్నికైన తొలి మహిళా అధ్యక్షురాలిగా చరిత్ర సృష్టించారు. 'ద స్కోప్ ఆఫ్ హ్యాపినెస్' విజయలక్ష్మీ పండిట్ స్వగతం.

**పూర్ణిమా బెనర్జీ:** గాంధీజీ పిలుపు మేరకు వ్యక్తిగత సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారు. అలహాబాద్ నగర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా పూర్ణిమా బెనర్జీ గ్రామీణ, పట్టణ ప్రాంతాల అనుసంధానానికి కృషిచేశారు. రైతులు, కార్మిక సంఘాలతో సమావేశాలు నిర్వహించారు. యునైటెడ్ ప్రావిన్సెస్ నుంచి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. సభలో ప్రవేశిక, నివారక నిర్బంధం (ప్రివెంటివ్ డిటెన్షన్), రాజ్యసభ సభ్యుల అర్హతలు మొదలైన అంశాల గురించి చర్చించారు.

**రాజకుమారి అమృత్ కౌర్ :** కపుర్తలా రాజ కుటుంబానికి చెందిన రాజకుమారి అమృత్ కౌర్ స్వతంత్ర భారత తొలి ఆరోగ్య శాఖ మంత్రి. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ చేశారు. తన 20వ ఏట భారత్ తిరిగొచ్చారు. గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితులయ్యారు. పర్దా పద్ధతి, బాల్య వివాహాలు, దేవదాసి సంప్రదాయం లాంటి సామాజిక సమస్యలపై పోరాడారు. 1927లో ఆల్ ఇండియా వుమెన్స్ కాన్ఫరెన్స్ స్థాపకుల్లో ఒకరు. 1934లో వార్ధాలోని గాంధీజీ సేవాగ్రామ్ ఆశ్రమంలో చేరారు. దానికి పదహారేండ్లపాటు కార్యదర్శిగా పనిచేశారు. కాంగ్రెస్ తరఫున సెంట్రల్ ప్రావిన్సెస్, బేరార్ నుంచి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. రాజ్యాంగ రూప కల్పన సంఘాల్లో సభ్యురాలిగా ఉన్నారు. 1956లో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అలా దేశంలో వైద్యవిద్య మెరుగుపడేందుకు కృషిచేశారు.

**బేగం ఐజాజ్ రసూల్:** పంజాబ్‌లోని మాలేర్‌కోట్ల సంస్థాన వారసురాలు బేగం ఐజాజ్ రసూల్. చిన్న వయసులోనే రాజకీయ ప్రవేశం చేశారు. పర్దా పద్ధతిని నిరాకరించారు. యునైటెడ్ ప్రావిన్సెస్ శాసనసభ సభ్యురాలిగా ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించారు. బ్రిటిష్ ఇండియాలో అన్-రిజర్వ్‌డ్ స్థానం నుంచి ఎన్నికైన అతికొద్ది మహిళా శాసనసభ్యుల్లో ఒకరు. జమీందారీ విధానం లాంటి భూస్వామ్య లక్షణాలను వ్యతిరేకించారు. రాజ్యాంగ సభలో ప్రాతినిధ్యం కలిగిన ఏకైక ముస్లిం మహిళ.. ఐజాజ్ రసూల్. ముస్లిం లీగ్ తరఫున యునైటెడ్ ప్రావిన్సెస్ (ఇప్పటి ఉత్తరప్రదేశ్) నుంచి సభకు ప్రాతినిధ్యం వహించారు. దేశ విభజన అనంతరం భారత్‌లో ముస్లిం లీగ్ రద్దు కావడంతో.. కాంగ్రెస్‌లో చేరిపోయారు. జాతీయ భాష, కామన్‌వెల్త్ కూటమిలో భారత్ సభ్యత్వం, రిజర్వేషన్లు, ఆస్తి హక్కులు, మైనారిటీ హక్కులపై రాజ్యాంగ సభ చర్చల్లో పాల్గొన్నారు. పదునైన వ్యాఖ్యానాలు చేశారు. స్వాతంత్ర్యం తర్వాత కూడా రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారామె. ఐజాజ్ రసూల్ ఆత్మకథ 'పర్దా టు పార్లమెంట్' నాటి సమాజాన్ని కళ్లకు కడుతుంది.

**రేణుకా రాయ్:** బెంగాల్‌లో జన్మించిన రేణుకా రాయ్ కలకత్తాలో చదివారు. చిన్నప్పటి నుంచే భారత రాజకీయాలను గమనిస్తూ వచ్చారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గాంధీజీ పిలుపు అందుకుని ఆయన ఆశ్రమంలో చేరిపోయారు. మహాత్ముని సారథ్యంలో జరిగిన సత్యాగ్రహాల్లో భాగమయ్యారు. ఆ తర్వాత లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో చదువుకోవడానికి ఇంగ్లండ్ వెళ్లారు. మహిళల హక్కుల కార్యకర్తగా రేణుకా రాయ్ ఆల్ ఇండియా వుమెన్స్ కాన్ఫరెన్స్‌కు కార్యదర్శిగా ఉన్నారు. మహిళల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు కృషిచేశారు. పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. మహిళల హక్కులు, మైనారిటీల అంశాలు, మైనారిటీ హక్కులు, చట్టసభల్లో రెండు సభలు ఉండటం లాంటి అంశాలపై చర్చించారు. భారతదేశ ప్రతినిధిగా ఐక్యరాజ్య సమితి సాధారణ సభకు వెళ్లారు.

**అనీ మాస్కరీన్:**అనీ మాస్కరీన్ త్రివేండ్రంలో జన్మించారు. చరిత్ర, ఆర్థికశాస్త్రంలో పట్టాలు అందుకున్నారు. న్యాయశాస్త్రం కూడా చదివారు. ట్రావెన్‌కోర్- కొచ్చిన్ స్వదేశీ సంస్థానం తరఫున రాజ్యాంగ సభకు ప్రాతినిధ్యం వహించారు. సభలో ఆమె సమాఖ్య వ్యవస్థ గురించి మాట్లాడారు. ట్రావెన్‌కోర్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడానికి కృషిచేశారు. స్వతంత్ర అభ్యర్థిగా మాస్కరీన్ తొలి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అంతేకాదు కేరళ నుంచి లోక్‌సభకు ఎన్నికైన తొలి మహిళ కూడా ఆమే. రాజకీయాల్లో మహిళలకు తగినంత ప్రాతినిధ్యం లేకపోవడం ఆందోళనకరమైన విషయమంటూ మాస్కరీన్ లేవనెత్తిన చర్చ అందర్నీ ఆలోచింపజేసింది...

**నరేష్ జాటోత్. రాజనీతి శాస్త్రం అతిథి అధ్యాపకుడు.
ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట. (8247887267)**

### ఫుడ్ పాయిజన్‌కి గురైన

# విద్యార్థిని శైలజ మృతి

- గత కొన్ని రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి
- రేవంత్ సర్కార్ నిర్లక్ష్యానికి బలైన విద్యార్థిని
- మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శ.. విద్యార్థికి కన్నీటి నివాళి




**హైదరాబాద్ :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గిరిజన అశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కి గురై గత కొన్ని రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ సోమవారం మృతి ) చెందింది. అక్టోబర్ 30న వాంకిడి ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగగా 64 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ముగ్గురు పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చేర్పించారు. రిలో ఇద్దరు కోలుగా శైలజ పరిస్థితి విషమించడంతో వెంటిలేటర్ పై ఉంచి చికిత్స అందించారు. దాదాపు 20 రోజులుగా చికిత్స పొందిన ఆమె చివరకు మృత్యువాత పడ్డారు. శైలజ మృతితో తల్లిదండ్రులు, బంధువు ల రోదనలు మిన్నంటాయి. కాగా, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గురుకుల పాఠశాలలు అధ్వాన్నంగా మారి విద్యార్థులు చనిపోతున్నారని అన్ని వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యానికి బలైపోయిన వాంకిడి గిరిజన గురుకుల విద్యార్థిని శైలజకు కన్నీటి నివాళి అర్పిస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు ట్వీట్ చేశారు. మీ ప్రాణాలు బలి తీసుకున్న పాపం.. ఈ దుర్మార్గపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతదన్నారు. 25 రోజులుగా నువ్వు వెంటిలేటర్ మీద అనుభవించిన నరకానికి ప్రభుత్వమే జవాబుదారీ అని హరీశ్‌రావు పేర్కొన్నారు.శైలజ తల్లిదండ్రులకు గుండె కోతను మిగిల్చింది సీఎం రేవంత్ రెడ్డి. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. విషాహారం వల్ల కన్నుమూయటం కలిచి వేస్తున్నది. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చిందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. వాంకిడి గురుకులంలో నాణ్యత లేని భోజనం పెట్టడం పాపం కాగా, అస్వస్థతకు గురైన విద్యార్థులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించకపోవడం మరొక పాపం. అడుగడుగునా ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం విద్యార్థిని ప్రాణాల మీదకు తెచ్చింది. నిమ్స్ ఆసుపత్రిలో బిడ్డను పట్టుకొని అక్కడే ఉన్న ఆ తల్లిదండ్రులకు భరోసా ఇవ్వడంలోనూ కాంగ్రెస్ సర్కార్ పూర్తి వైఫల్యం చెందింది. చివరకు ఆ అమ్మాయి చావును కూడా దాచి పెట్టాలనే ఉద్దేశంతో, దొంగ చాటున మృతదేహాన్ని తరలిస్తుండడం సిగ్గుచేటు. గిరిజన విద్యార్థినీ కుటుంబానికి బాధ్యత వహించి రూ. 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

### ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన

# 5,431 మందికి లీగల్ నోటీసులు

### వాహన యజమానుల పెండింగ్ చలాన్ల డేటా సేకరణ



వరంగల్ : వరంగల్ నగరంలో నిత్యం ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిని గుర్తించి వారికి లీగల్ నోటీసులు అందజేసే పనిలో పడ్డారు ట్రాఫిక్ పోలీసులు. పోలీసులు తమ వాహనంపై పదికి పైగా చలాన్లు పెండింగ్‌లో ఉన్న వాహన యజమానుల డేటాను సేకరించారు , వారిలో ఇప్పటివరకు 5,431 మందికి లీగల్ నోటీసులు పంపారు. నగర పోలీసులు తరచూ తనిఖీలు నిర్వహించి అక్రమార్కులకు జరిమానాలు విధించడం ద్వారా ఈ పద్ధతిని అరికట్టేందుకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ప్రస్తుత సంవత్సరంలో ట్రాఫిక్ పోలీసులు 1115 మందిపై చార్జిషీట్లు దాఖలు చేసి కోర్టులో హాజరుపరిచి జరిమానాలు వసూలు చేశారు. నగరంలో అక్రమాలకు పాల్పడిన 71,782 వాహనాలు రోడ్లపై తిరుగుతున్నాయని పోలీసులు గుర్తించి, వాటిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తొలుత మూడు చలాన్లు దాటిన వాహనదారులపై చార్జిషీట్లు దాఖలు చేసి కోర్టులో హాజరుపరిచారు. చలాన్లు చెల్లించకుండా తప్పించుకున్న వాహనదారులను స్పెషల్ డ్రైవ్‌లో పట్టుకుని వారి వాహనాలను సీజ్ చేశారు. గతంలో రెండుసార్లు చలాన్లపై భారీ రాయితీ ఇచ్చినా చాలా మంది వినియోగించలేదు. ప్రస్తుతం 150 పెండింగ్‌లో ఉన్న చలాన్ వాహనాలు నగర రోడ్లపై తిరుగుతున్నాయని ట్రాఫిక్ అధికారులు తెలిపారు. జరిమానా విధించిన మూడు రోజుల్లోనే ఇ-చలాన్‌లు స్వయంచాలకంగా కోర్టుకు రిఫర్ చేయబడతాయని, ఉల్లంఘించిన వారిపై ప్రత్యక్ష చర్యలు తీసుకునే అధికార పరిధి పోలీసులకు లేకుండా పోతుందని పోలీసు అధికారులు వెల్లడించారు . పర్యవసానంగా, చలాన్లతో సంబంధం ఉన్న భయ భావం ప్రజల్లో తగ్గిపోయింది.ట్రాఫిక్ పోలీసులు అత్యధిక సంఖ్యలో ఉల్లంఘనలకు పాల్పడుతున్న వాహనాలను గుర్తించారు, చాలా వాహనాలు తక్కువ ప్రభావంతో ఏడాది పొడవునా నిబంధనలను పదేపదే ఉల్లంఘిస్తున్నాయని సూచిస్తున్నాయి. "ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు వాహనాలపై చలాన్‌లు నిరంతరం జారీ చేయబడతాయి , మొత్తం పెరుగుతూనే ఉంటుంది. వాహన యజమాని దానిని విక్రయించడానికి ప్రయత్నించే వరకు ప్రభావితం కాదు, ఎందుకంటే అమ్మకం సమయంలో ద్వారా నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ అందించబడుతుంది , ఆ తర్వాత మాత్రమే పెండింగ్ చెల్లింపులను పరిష్కరించాలి, "అని ఒక అధికారి తెలిపారు. ఈ ఏడాది చివరి వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, పెండింగ్‌లో ఉన్న చలాన్లన్నీ చెల్లించేలా చూడాలని ట్రాఫిక్ పోలీసులు నిర్ణయించారు.

### నారాయణపేట జిల్లాలో

# పింఛన్ కోసం రోడ్డెక్కిన వృద్ధులు




**నారాయణపేట:** పింఛన్ కోసం వృద్ధులు నిత్యం ఏదో ఒకచోట రోడ్డెక్కుతు న్నారు. నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో సోమవారం పింఛన్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రోడ్డెక్కారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ సర్కారు హయాంలో నెలనెలా సక్రమంగా పింఛన్ ఇచ్చేవారన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పడిగాపులు కాయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 18 నుంచి 20వ తేదీలోగా పోస్టాఫీస్‌లో డబ్బులు ఇచ్చేవారని, ఈ నెల 25వ తేదీ వచ్చినా ఇంకా డబ్బులు ఇవ్వలేదని మండిపడ్డారు. పోలీసులు వృద్ధుల వద్దకు చేరుకొని రెండ్రోజుల్లో పింఛన్ ఇచ్చేలా చూస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు. అలాగే నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వృద్ధులు నిరసన వ్యక్తం చేశారు.

# రాజీనామా ప్రచారంలో నిజం లేదు

- మహా వికాస్ అఘాడీ చెక్కుచెదరకుండా ఉంటుంది
- మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పటోలే



**ముంబై:** మహారాష్ట్రలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ ఘోర ఓటమి చవిచూడడంతో..దీనికి బాధ్యతగా మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఆ పార్టీ సీనియర్ నేత నానా పటోలే రాజీనామా చేసారని ఉదయం నుండి పెద్ద ఎత్తున ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో మహావికాస్ అఘాడీ ఘోర పరాజయం నేపథ్యంలో.. ఆయన తన పదవికి రాజీనామా చేసారని, మహారాష్ట్ర ఎన్నికల్లో అధికారం ఖాయమని భావించిన మహావికాస్ అఘాడీ కూటమికి ఊహించనంత గట్టిదెబ్బ తగలడం, కాంగ్రెస్ , శివసేన ఉద్ధవ్ వర్గం, ఎన్సీపీ శరద్ పవార్ కూటమి 46స్థానాలకే పరిమితం కావడం, 101స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్ 16 సీట్లలో మాత్రమే గెలవడంతో నానా పటోలే రాజీనామా చేసారని ప్రచారం జరిగింది. ఈ ప్రచారాన్ని పటోలే ఖండించారు. రాజీనామా చేసినట్టు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని , తాను రాజీనామా చేయలేదని%ా% మహా వికాస్ అఘాడీ చెక్కుచెదరకుండా ఉంటుందని తేల్చి చెప్పారు. మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా నానా పటోలే 2021లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో.. నానా పటోలే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ.. మొత్తం 48 లోక్‌సభ సీట్లకు గానూ 17 స్థానాల్లో పోటీ చేసింది. అందులో 13 స్థానాలను గెలుచుకుని అద్భుతమైన ప్రదర్శన చేసింది. దీంతో మహా వికాస్ ఆఘాడీ కూటమి ఈసారి ఎలాగైనా మహారాష్ట్రలో అధికారాన్ని చేజిక్కించుకుంటుందని అంతా భావించినా.. అది జరగలేదు. కనీసం ఎగ్జిట్ పోల్స్ సంస్థలు చెప్పిన అంచనాలను కూడా అందుకోవడంలో మహా వికాస్ ఆఘాడీ కూటమి విఫలం అయ్యింది. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సకోలి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన నానా పటోలే కేవలం 208 ఓట్ల తేడాతో గెలుపొందారు.

# ప్రతి పౌరునికి సమ న్యాయం జరగాలి

నవంబర్ 26 ప్రత్యేకతను సంతరించుకుంది. దీనిని జాతీయ "న్యాయ దినోత్సవం"గా జరుపు కుంటున్నారు. భారత రాజ్యాంగ ఆమోదిత దినంగా జరుపుకునే ఈ దినాన్ని రాజ్యాంగ దినోత్సవమని, సంవిధాన్ దివస్ అని కూడా పిలుస్తారు. పొట్టకూటికోసం, వ్యాపారం పేరుతో, మన దేశంలో అడుగు పెట్టిన శ్వేత జాతీయులు, చివరకు మన దేశాన్ని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగంగా చేసుకోగా, సుదీర్ఘకాలం పరాయి పాలనలో మగ్గిన దేశం భారతదేశం. ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారత మాత స్వేచ్ఛా వాయువులు పీల్చ గలిగింది. స్వయం పాలనాధి కారాన్ని దక్కించుకున్న దేశంలోని అన్ని మతాలు, తెగలు, నిమ్న దళితులు, గిరిజనులు, వెనుక బడిన కులాల తదితర వర్గాలకు సైతం న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వ భౌమాధికారాన్ని దక్కించు కొనేందుకు వీలుగా రాజ్యాంగాన్ని రూపొందించాల్సిన బాధ్యత అప్పటి ప్రభుత్వంపై పడింది. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. ఆ దీపస్తం భపు వెలు గుల్లో సర్వసత్తాక సౌర్వభౌమా ధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజా స్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. ప్రజల ఆకాంక్షలకు అనుగు ణంగా మన దేశం కంటే ముందు అనేకదేశాలు రాజ్యాంగాలను రచించాయి. అయితే భారత రాజ్యాంగ రచన ఒక సంక్లిష్టం. దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదివాసీలు, దళితులు, అణగారిన, పీడనకు గురైన వర్గాలు... తదితరులు ఎందరో ఉన్నారు. సదరు వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగ రచన నిస్పంద హంగా ఒక పెద్ద సవాలే. ఇందుకు భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసు కోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, న్యాయ కోవిదులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించు కున్నారు. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల కట్టు బొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగ బద్ధం చేశారు. రాజ్యాంగ మంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు... కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబిం చాలన్నది బాబా సాహెబ్



ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపు దిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిం దంటూ మన్ననలు పొందింది. అంబేద్కర్ చైర్మన్‌గా, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి.కృపలానీ, డా.రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, వల్లభ్ పంత్, బి.ఆర్. అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు. 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కష్టించి, రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946, డిసెంబర్ 9తో ప్రారంభించి 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశాలు జరగగా, ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది. రాజ్యాంగ రాత ప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్క రించింది. ఏడు దశాబ్దాల కిందట 26నవంబర్ 1949నాడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశ పెట్టారు. అందమైన చేతిరాతతో హిందీ, ఇంగ్లీషు ప్రతులను, 24 జనవరి 1950న 284 మంది సభ్యుల సంతకాలతో అమోదించారు. రెండు రోజుల తర్వాత 26 జనవరి 1950నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగాన్ని సభలో ప్రవేశపెట్టే ముందు అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్... మహాత్మాగాంధీకి నివాళులు అర్పించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత జాతీయ గీతం 'జనగణమన'ను స్వాతంత్ర్య సమర యోధురాలు పూర్ణిమా బెనర్జీ ఆలపించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగానికి ఆమోదముద్ర పడినా... రాజ్యాంగ దినోత్సవం నిర్వహించ లేదు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ రాజ్యాంగం ఏర్పడిన 66ఏళ్ల తర్వాత తొలిసారిగా రాజ్యాంగ ఆమోదిత దినోత్సవాన్ని నవంబర్ 26, 2015న జరుపుకుంది. ప్రతీ ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపు కోవాలని భారత ప్రభుత్వం 2015 నవంబర్ 19న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అలా 26న రాజ్యాంగసభ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు కనుకనే ఏటా ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహిస్తున్నాం. రాజ్యాంగ మౌలిక లక్ష్యం... సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరికీ అందించడం. ఈ లక్ష్యము ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షించేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల, సమర్ధ వంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూప కల్పనే రాజ్యాంగం. చట్టము ముందు సమాన పరిగణన, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అంశాల అధ్యయనము ద్వారా భారతీయ న్యాయవ్యవస్థ పాత్రను బలోపేతము చేయడం జరిగింది. రాజ్యాంగ అమలు ద్వారా పౌర హక్కుల అవగా హనను వివిధ దశల్లో విస్తృత పరిచారు. ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశారు. వీటన్నింటికీ రక్షణ న్యాయవవస్థ కాబట్టి రాజ్యాంగ ముసాయిదా సంతకాల రోజును జాతీయ న్యాయ దినోత్సవాన్ని జరపడానికి ఎంచుకున్నారు. ప్రభుత్వాలు చట్టాలు ప్రజా వ్యతిరేకముగా ఉన్నా, రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా, అవి చెల్లవని చెప్పే అధికారము రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది .. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్ట హోదా ఉంటుంది. అయితే కోర్టులలో కేసుల నమోదు రేటు రాను రాను పెరుగుతున్నది. న్యాయమూర్తుల కొరత ఉన్నందున కేసుల పరిష్కారము సత్వరము జరుగక, చాలా కాల వ్యవధి పడుతున్నది. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగ కూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకు పునాది. అందుకే న్యాయము అందడంలో జాప్యము కారణంగా చాలా మంది కోర్టుల్ని ఆశ్రయించడానికి సందేహిస్తున్నా రనేది వాస్తవం. అయితే న్యాయ వాద వృత్తిలో ఉన్న వారంతా చట్టబద్ధముగా సమస్యలను పరిష్కరించు కోవాల్సిందిగా ప్రజల్ని చైతన్య పరచాల్సిన అవసరము ఉన్నది. ఈ మేరకు ప్రజల్లో విశ్వాసము పెంపొందించ గలగాలి. బాధితుల హక్కులను కాపాడటం. తీవ్రమైన నేరాలను నివారించడం, ప్రపంచంలోని శాంతి, భద్రతలకు భంగం వాటిల్లకుండా చేయడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యయుత కృషి జరగాలి. అప్పుడే న్యాయ పరిరక్షణ సాకారం అవుతుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి

ప్రభుత్వం విద్యా సంస్థల్లో ప్రాథమిక స్థాయి నుండి 'పీ'జీ స్థాయి వరకు రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టి రాజ్యాంగంపై అవగాహన కలిగించాలి. భారత రాజ్యాంగం ఉనికిలోకి వచ్చి75 సంవత్సరాలై సందర్భంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం జరుపుకుంటున్నప్పటికి జన బాహుళ్యంలోకిరాజ్యాంగం గురించి ప్రచారం చేయడం అవగాహన కల్పించడంలో కేంద్ర 'రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయి. హక్కులు పరిపాలన చట్టాల మీద అవగాహన కల్పించాలి రాజ్యాంగంలోని అంశాలు స్థానిక' రాష్ట్ర :కేంద్ర ప్రభుత్వాల ఏర్పాటు పరిపాలన చట్టాలు మానవ హక్కులు'ప్రాథమిక హక్కులు ఆదేశిక సూత్రాలు రాష్ట్ర' కేంద్ర జాబితా ఉమ్మడి జాబితాలోని అంశాలుమరియు సూక్ష్మ స్థూల స్థాయి ఆర్థిక ప్రణాళికల అమలు అధికార వికేంద్రీకరణ మొదలగు అంశాల పై అవగాహన చైతన్యం కలిగించాలి. సామాజిక భద్రత చట్టాలపట్ల ప్రజలకు అవగాహన కలిగించే ప్రయత్నం జరుగలేదు.

**రాజ్యాంగం బ్రహ్మ పదార్థం...** రాజ్యాంగం అంటే ఎవ్వరికీ అర్థం కానీ బ్రహ్మ పదార్థం ఐయ్యింది.రాజ్యాంగ మంటే అంభేద్కర్ రచించాడు అని మాత్రమే చాలా మందికి తెలుసు. లిరాజ్యాంగాన్ని ఉచితంగా పంపిణీ చెయ్యాలి రోడు మీద! భగవద్గీత' బైబిల్' కురాన్ మత గ్రంథాలను ఉచితంగా లేదా తక్కువ ధరలకు అమ్మి నట్లు రాజ్యాంగాన్ని వాడుక బాషలో ప్రింట్ చేసి ప్రజలకు ఉచితంగా పంచిపెట్టాలి. రాజ్యాంగ పట్ల అవగాహన చైతన్య సదస్సులు చర్చా గోష్టులునిర్వహించాలి .వివిధ సామాజికమాధ్య మాలద్వారా కళారూపాల ద్వారా వాడుక బాషలో నాటకాల ప్రదర్శన ద్వారా గ్రామీణులకు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగించాలి. ఇటీవల రాజ్యాంగం మార్చాలని రద్దుచేయాలని కొత్త రాజ్యాంగం రూపొందించాలని జాతీయ స్థాయిలో చర్చలు వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఏడు దశాబ్దాల స్వాతంత్ర్య చరిత్ర లో అధికారంలో వున్న పార్టీలు ప్రభుత్వాలు రాజ్యాంగ బద్దంగా పాలనా వ్యవహారాలను నిర్వహిస్తే ఆశించిన ప్రజా సంక్షేమము సామాజిక ఆర్థిక ప్రగతి సిద్ధించేది. నిజానికి రాజ్యాంగం గురించి తెలిస్తే ప్రజలు పాలకులను ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తారు. రాజకీయ పార్టీలు అధికారంలో వున్న ప్రభుత్వాలకు పాలకులలో/ పారదర్శకనికత జవాబు దారీతనం లోపించింది . ప్రజలు ప్రశ్నిస్తారనే నెపంతో పాలకులు ప్రజలవద్దకు సుపరి పాలన అందించడంలో విఫలకా వడం శోచనీయం. ప్రజాస మస్యల పరిష్కారదిశగా దృష్టి పెట్టకుండా ప్రజలను మాయ మాటల ప్రపంచం లోకి నెట్టి వేస్తూ కాలయాపన చేస్తున్నారు.దేశంలో కొంత మంది మేధావులకు మాత్రమేరాజ్యాంగం మీద అవగాహన వుంది..దేశంలోరాజ్యాంగంపై సంపూర్ణ అవగాహనవున్న అడ్వకేట్స్ సంఖ్య కొద్దిగానే వుంది. రాజకీయ పార్టీలు తమ కార్యకర్తలకు రాజ్యాంగం చట్టాల పట్ల.శిక్షణ అవగాహన తరగతులు నిర్వహిం చాలి . రాజ్యాంగ పరిజ్ఞానం వున్న అభ్యర్థులకుఎన్నికల్లో టికెట్లు ఇవ్వాలి . ప్రతి కుటుంబాన్ని యూనిట్ గా తీసుకోనితల్లి తండ్రులు తమ పిల్లలకు రాజ్యాంగం మీద అవగాహనకలిగించా లి విధ్యాసంస్థల్లో విద్యార్థి సంఘాల కు ఎన్నికలు నిర్వహించి విద్యార్థి దశ లోనే ప్రజాస్వామ్యం రాజ్యాంగం పైన అవగాహన చైతన్యం కలిగించాలి. ప్రభుత్వం కే 'జీ టు పి'జీ వరకు రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి.

**– నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం హైదరాబాద్ 9440245771**

# విద్యార్థుల్లో సత్ప్రవర్తన పెంపొందించేందుకు కృషిచేస్తా

## తన వంతు సలహాలు, సహకారం అందిస్తా - ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు

## - సీఎం చంద్రబాబుతో చాగంటి కోటేశ్వరరావు భేటి



**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రముఖ ప్రవచనకర్త, ఏపీ ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావు భేటి అయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువతలో నైతిక విలువలు పెంచేందుకు ప్రయత్నించాలని సీఎం చంద్రబాబు చాగంటికి సూచించారు. భారతీయ కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని నేటితరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అన్నారు. స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీల్లో ప్రవచనాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిం చడం ద్వారా యువతలో మంచిని పెంచే ప్రయత్నం చేయొచ్చని సీఎం అన్నారు. అంతేకాక..మంచి చదువు, ఉద్యోగం, భవిష్యత్?తో పాటు నైతిక విలువలు కూడా అవసరమని, అప్పుడే మంచి సమాజం ఆవిష్కృతం అవుతుందని ఆ దిశగా అందరూ కృషి చేయాలని అన్నారు. ప్రపంచంలో మరే దేశానికి లేని ఉన్నతమైన సంస్కృతి, సాంప్రదాయాలు మన సొంతం అని, వాటిని ఈ తరానికి, భవిష్యత్ తరాలకు అందించాలని చంద్రబాబు అన్నారు. మహిళలను గౌరవించడం, పెద్దలు, తల్లితండ్రుల మాటలకు విలువ ఇవ్వడం వంటివి యువతకు నేర్పించాలన్నారు. మారుతున్న కాలంలో అనేక అంశాలు విద్యార్థులు, యువతపై దుష్ప్రభావం చూపుతున్నాయని నైతిక విలువల పతనానికి ఇవి కారణం అవుతున్నాయని అన్నారు.మరోవైపు చాగంటి కోటేశ్వరరావు ఈరోజు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. ఉండవల్లిలోని నివాసంలో లోకేశ్?తో సమావేశం అయ్యారు. విద్యార్థుల్లో మహిళలు, పెద్దలు, గురువులపై గౌరవం పెంపొందించేలా ప్రత్యేకంగా పాఠ్యాంశాలు రూపొందించాలని దీని కోసం అమూల్యమైన సలహాలు అవసరమని చాగంటికి లోకేశ్? చెప్పారు. అయితే విద్యార్థుల్లో సత్ప్రవర్తన పెంపొందించేందుకు తన వంతు సలహాలు, సహకారం అందిస్తానని ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు చెప్పారు. కాగా, చాగంటి కోటేశ్వరరావును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నైతిక విలువల సలహాదారుగా ఇటీవల నియమించిన విషయం తెలిసిందే.

# ఎయిర్‌పోర్టుల ఏర్పాటుకు ముమ్మర ఏర్పాట్లు

## - కొత్తగా మరో నాలుగు ఎయిర్‌పోర్టులు అందుబాటులోకి..

## - తొలుత అందుబాటులోకి రానున్న మామునూరు ఎయిర్‌పోర్టు



**హైదరాబాద్:** తెలంగాణలో కొత్తగా మరో నాలుగు ఎయిర్‌పోర్టులు అందుబాటులోకి రానున్నాయి. వరంగల్‌లోని మామునూరు, భద్రాద్రి కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్‌లలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు సీఎం రేవంత్ సర్కారు రెడీ అయ్యింది. ఇక కేంద్రంలో పౌర విమానయాన శాఖ మంత్రిగా తెలుగు వ్యక్తి రామ్మోహన్‌నా యుడు ఉండడంతో అనుమతుల విషయం లోనూ సానుకూల స్పందన వచ్చే ఛాన్స్ ఉంది. అయితే హైదరాబాద్ తర్వాత తెలంగాణలోనే అతిపెద్ద నగరమైన వరంగల్‌లో ఉన్న మాము నూరులో తొలుత ఎయిర్‌పోర్టు అందుబాటులోకి రానుంది. తొలి విడతలో మామునూరు ఎయిర్‌పోర్టును చిన్న విమానాల రాకపోకలకు అనుగుణంగా సిద్ధం చేస్తారు. వరంగల్ మహానగరం మాస్టర్ ప్లాన్ తయారీకి ఇప్పటికే ఆమోదం లభించింది. మాస్టర్ ప్లాన్ అమలుతో పాటు మామునూరు ఎయిర్‌పోర్టు అభివృద్ధి ప్రక్రియను 2025 డిసెంబరుకల్లా పూర్తి చేయాలని తెలంగాణ సర్కారు టార్గెట్‌గా పెట్టుకుంది. ఆ తర్వాత 2027 సంవత్సరం నాటికి రెండో దశలో పెద్ద విమానాలు, కార్గో విమానాల ఆపరేషన్‌కు వీలుగా మామునూరు ఎయిర్ పోర్టును డెవలప్ చేస్తారు. వాస్తవానికి నిజాం నవాబు పాలనా కాలంలో మాము నూరులో ఎయిర్ పోర్టు ఉండేది. దీనికి ఇప్పటికే 696.14 ఎకరాల భూమి ఉంది. ఎయిర్ పోర్టు కోసం అదనంగా మరో 253 ఎకరాలను సేకరించేందుకు తెలంగాణ సర్కారు రూ.205 కోట్లను ఇటీవలే విడుదల చేసింది. రాబోయే నాలుగేళ్లలో భద్రాద్రి కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులు కూడా అందుబాటులోకి వచ్చే ఛాన్స్ ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎయిర్ పోర్టు ఏర్పాటు కోసం మూడు మండలాల పరిధిలో దాదాపు వెయ్యి ఎకరాల్లో భూసేకరణపై ఓ అంచనాకు వచ్చారు. రామగుండం పట్టణం సమీపంలో ఉన్న బసంత్‌నగర్‌లో గతంలోనే ఎయిర్‌పోర్టు ఉండేది. బీకే బిర్లా తమ సిమెంట్ పరిశ్రమ సమావేశాలకు రావడానికి దీన్ని అప్పట్లో ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం ఇదే ప్రాంతంలో కొత్తది ఏర్పాటు చేయాలని తెలంగాణ సర్కారు యోచిస్తోంది. ఆదిలాబాద్‌లో ఎయిర్ పోర్టు ఏర్పాటుకు దాదాపు 1,592 ఎకరాల్లో భూమి రెడీగా ఉందని తెలుస్తోంది. అయితే ఈ మూడు ప్రాంతాల్లో విమానాశ్రయాల ఏర్పాటుకు ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) నుంచి అనుమతులను పొందాల్సి ఉంది.

# శివసేన శాసనసభా పక్ష నేతగా ఆదిత్య ఠాక్రే



**ముంబై:** మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) శాసనసభా పక్ష నేతగా ఆయన కుమారుడు ఆదిత్య ఠాక్రేను ఎన్నుకున్నారు. అసెంబ్లీలో ఆ పార్టీ గ్రూప్ నేతతోపాటు పార్టీ చీఫ్ విప్ పదవులను భర్తీ చేశారు. సోమవారం ముంబైలో శివసేన (యూబీటీ) శాసన సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా ఆదిత్య ఠాక్రేను ఎన్నుకున్నారు. ఆ రాష్ట్ర అసెంబ్లీలో పార్టీ గ్రూప్ లీడర్‌గా మాజీ మంత్రి భాస్కర్ జాదవ్, పార్టీ చీఫ్ విప్‌గా సునీల్ ప్రభు ఎన్నికయ్యారు. శివసేన (యూబీటీ) శాసనసభ్యుల సమావేశం తర్వాత ఆ పార్టీ సీనియర్ నేత అంబాదాస్ దన్వే ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వర్లీ నియోజకవర్గం నుంచి ఆదిత్య ఠాక్రే పోటీ చేశారు. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు చెందిన మిలింద్ దేవరాపై 8,801 ఓట్ల తేడాతో విజయం సాధించారు. అయితే 2019 ఎన్నికల్లో 67,427 ఓట్ల మెజార్టీతో ఆదిత్య ఠాక్రే గెలిచారు. ఈ ఓట్ల మార్జిన్ ఈసారి బాగా తగ్గింది.

# లగచర్ల ఘటనలో అమాయకులను జైల్లో పెట్టారు

## – కేసులు ఎత్తివేసి బాధితులను వెంటనే విడుదల చేయాలి

## – ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**హైదరాబాద్ :** లగచర్ల ఘటనలో అమాయకులను జైలులో పెట్టారని, కేసులు ఎత్తివేసి బాధితులను వెంటనే విడుదల చేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన సంగారెడ్డి జిల్లా కంది జైలులో లగచర్ల బాధితులను పరామర్శించారు. ఘటనకు సంబంధించి బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బక్కి వెంకటయ్య మీడియాతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లాలోని లగచర్ల ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డికి గ్రౌండ్ లెవల్ రిపోర్టు ఇస్తామని చెప్పారు. లగచర్ల, రొటిబండ తండాలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ బృందం పర్యటించిందని, ఇప్పటికీ గ్రామస్తులు భయాందోళనలో ఉన్నారన్నారు. కలెక్టర్‌పై దాడి ఘటన దురదృష్టకరమని, కానీ అమాయకులను జైల్లో పెట్టడం బాధాకరమన్నారు. లగచర్ల ఘటనలో పోలీసులు కర్కశంగా వ్యవహరించారని, అర్ధరాత్రి ఇండ్లల్లోకి చొరబడి దాడులు చేసి అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. బాధితులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా ఉంటుందని, వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి స్టేషన్ బెయిల్ ఇవ్వడం సరికాదని, ఇది ఎస్సీ, ఎస్సీ యాక్టుకు విరుద్ధమన్నారు. అట్రాసిటీ కేసులపై స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ అధికారులను కలిసి విన్నవించినట్లు తెలిపారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు జగన్, దుర్గాప్రసాద్, ఎస్సీ,ఎస్టీ కమిషన్ బృందం సభ్యులు పాల్గొన్నారు.